
ఆంధ్రజ్యోతి

ఉష్ణోగ్రత సోమవారం గరిష్ఠం : 27.0 కనిష్ఠం : 23.0

ANDHRAJYOTHY

5



శ్రీ సత్యసాయి జిల్లా వార్తలు

మంగళవారం 22 జూలై 2025

మా ప్రభుత్వంలో అక్రమ అరెస్టుల్లేవ్

అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించడానికే 'సుపరిపాలనలో'

రాష్ట్ర ప్రగతిని జీర్ణించుకోలేక వైసీపీ గగ్గోలు: హోం మంత్రి అనిత

హామీలన్నీ నెరవేరుస్తున్నాం: మంత్రి సవిత



గుడిబండలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రులు

మడకశిర టౌన్/గుడిబండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): తమ ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు, గృహ నిర్బంధాలకు ఆస్కారం లేదని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. పట్టణంలోని జ్యోతిబాపూలే సర్కిల్‌లో సోమవారం సాయంత్రం జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. చంద్రబాబు పాలనతో ప్రజలు ప్రశాంతంగా ఉన్నట్లు తెలిపారు. వైసీపీ పాలనలో ప్రశ్నిస్తే అరెస్టు చేసేవారని, అవినీతిని ఎండగడితే అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపేవారన్నారు. ప్రస్తుతం అలాంటి వాటికి తావు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. ఏడాది పాలనలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికే సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వెల్లడించారు. చంద్రబాబు ఎంతో అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తుంటే జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు, ఆపార్టీ అధినేత జగన్ గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. మారుమూల మడకశిరను సైతం పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రూ.2700కోట్ల పెట్టుబడులతో డిఫెన్స్ పరిశ్రమ, సోలార్ పరిశ్రమల రాకతో నిరుద్యోగ యువతకు స్థానికంగా ఉపాధి లభించనున్నట్లు తెలిపారు. అంతకుముందు ఉదయం విలేకరుల సమావేశంలో హోంమంత్రి మాట్లాడారు. తర్వాత ఇండియన్ డిజైన్ గార్మెంట్ పరిశ్రమను సందర్శించి, అక్కడ పనిచేస్తున్న మహిళలతో ముచ్చటించారు. తర్వాత గుడిబండలో (మిగతా 6వ పేజీలో...)



జనసంద్రమైన గుడిబండ



కూలి పనులు చేసినట్లు దొంగ మస్టర్లు
జాబితాలో మండల కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు
ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్ల సహకారంతో అక్రమాలు
ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారని కార్యకర్తల ఆవేదన



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

తమ్ముళ్లూ.. ఏమిటేది..?

ఉపాధి హామీ పథకంలో చౌరబాటు.. పనులకు వెళ్లకుండా బిల్లులు స్వాహా

పుట్టపర్తి టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు ప్రవేశపెట్టిన ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం పక్కదారి పడుతూనే ఉంది. వైసీపీ హయాంలో అవినీతి పరాకాష్టకు చేరగా, కొందరు తెలుగు తమ్ముళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు. కొందరు అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారు. అడ్డుకోవాలని చూసే అధికారులను బదిలీ చేయించేందుకు ఏమాత్రం వెనకడాడటం లేదు. వీరి చర్యలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయి. క్షేత్రస్థాయిలో అవినీతికి అలవాటు పడిన ఉద్యోగులు, అధికారుల తీరులో మార్పు కనిపించలేదు. జిల్లాలో దొంగ మస్టర్ల దందా కొనసాగుతూనే ఉంది. కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఉద్యోగులు కుమ్మక్కై.. ఉపాధి కూలీల పేరిట దొంగ మస్టర్లను సృష్టించి నిధులను స్వాహా చేస్తున్నారు. చేయని పనులకు రికార్డులు సృష్టించి, అందినకాడికి బిల్లులు చేసుకుని దండుకుంటున్నారు. అవినీతి సొమ్మును గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు వివిధ హోదాల్లో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు, అధికారులు వాటాలు వేసుకుంటున్నారని ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు చోద్యం చూస్తున్నారు. జిల్లాలో అడపాదడప ఆకస్మిక తనిఖీలు, విజిలెన్సు దాడులు జరుగుతున్నా పెద్దగా ఫలితం కనిపించడం లేదు. ఉపాధి పనుల్లో అవినీతిని నిర్మూలిస్తున్నామని అధికారులు చెబుతున్న మాటలు క్షేత్రస్థాయిలో ప్రతిఫలించడం లేదు.


హవ్వ.. మండల కన్వీనర్లు..!

జిల్లాలో ఆధ్యాత్మికంగా పేరున్న ఓ ప్రధాన ప్రాంతంలోని రూరల్ మండలానికి ఆయన టీడీపీ కన్వీనర్. ఉపాధి పనులకు వెళ్లకపోయినా వెళ్లినట్లు మస్టర్లు రాయించి రూ.వేలల్లో బిల్లులు చేసుకున్నారు. ఇదే ప్రాంతానికి దగ్గరగా ఉన్న మరో మండల కన్వీనర్, ఆయన భార్య (మాజీ సర్పంచ్) కూడా ఉపాధి పనులకు వెళ్లకుండానే వెళ్లినట్లు దొంగ మస్టర్లు సృష్టించి వేలాది రూపాయలను కాజేశారు.

- పుట్టపర్తి మండలం పైపల్లి గ్రామానికి చెందిన టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకుడు ఒకరు, ఇదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన న్యాయవాది (మిగతా 6లో..)

స్థాయి మరిచి..

జాబ్ కార్డు ఉన్న కూలీలందరూ ఉపాధి పనుకు వెళ్లొచ్చు. అడిగినవారందరికీ పనులు కల్పించాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తుంటారు. ఇదే అదనుగా కొందరు పనులకు వెళ్లకుండానే వెళ్లినట్లు దొంగ మస్టర్లను సృష్టించి, బిల్లులు పెట్టుకుంటున్నారు. ఇలా అక్రమాలకు పాల్పడుతున్నవారిలో జిల్లాలోని కొందరు టీడీపీ మండల కన్వీనర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రేషన్ డీలర్లు, కార్పొరేట్ కళాశాల ఉద్యోగులు, ద్వితీయ శ్రేణి నాయకులు... చివరకు కొందరు న్యాయవాదులు కూడా ఉన్నారని ప్రచారం జరుగుతోంది. వీరి తీరును చూసి పనులకు వెళ్లి రెక్కలు ముక్కలు చేసుకునే ఉపాధి కూలీలే అవాక్కవుతున్నారు. హోదా, స్థాయిని మరిచి పేదల పథకాన్ని దుర్వినియోగం చేయడం ఏమిటని మండిపడుతున్నారు.



అర్జీలపై అలసత్వం వద్దు: కలెక్టర్

పుట్టపర్తి టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఎంతో ఆశతో జిల్లా కేంద్రానికి వచ్చి ప్రజలిచ్చే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వహించకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక (పీజీఆర్ఎస్) లో కలెక్టర్ పాల్గొని 260 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, పారదర్శకంగా విచారించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలు గుమిగూడే రద్దీ ప్రాంతాల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పచ్చిరొట్ట ఎరువుల వాడకం వలన కలిగే ప్రయోజాలపై జిల్లా వ్యవసాయ శాఖ రూపొందిన పోస్టర్లను కలెక్టర్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీఆర్వో విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణరెడ్డి, రామసుబ్బయ్య, ఆర్డీవో సువర్ణ, వ్యవసాయాధికారి సుబ్బారావు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, డీఆర్‌డీఏ పీడీ నరసయ్య, విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ టీఎస్ చేతన్

రీసర్వే త్వరగా పూర్తి చేయాలి: జేసీ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జేసీ అభిషేక్‌కుమార్

పుట్టపర్తి టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 32 గ్రామాల్లో చేపట్టిన భూరీసర్వే ప్రక్రియలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని జేసీ అభిషేక్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి సోమవారం ఆయన భూ రీసర్వే, రెవెన్యూ అంశాలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్‌తో సమీక్షించారు. ఆయన మాట్లాడు తూ జిల్లాలోని 32 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి, డీఎల్ఆర్ సమర్పించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలిచ్చిన అర్జీలను కాలపరిమితి మించకుండా పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, సంతృప్తి పడేలా పరిష్కారం చూపాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, సర్వే ల్యాండ్ ఏడీ విజయశాంతి తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇంకా రాలే..!

కొత్త హెచ్‌ఎంలకు పొజిషన్ ఐడీలు రాకపోవడమే కారణం 7

ఆంధ్రా సీనియర్ క్రికెట్ జట్టు ప్రాబబుల్స్‌లో ఐదుగురికి చోటు

దొంగల ముఠా అరెస్ట్

- రూ.19 లక్షల వాహనాలు స్వాధీనం
- ఏడుగురు సభ్యుల్లో నలుగురు మైనర్లు
- జువైనల్ కోర్టుకు నిందితులు

7



ఆకట్టుకున్న దివ్య హస్త పుష్పార్పణం

పుట్టపర్తి, జూలై 21(ఆంధ్రజ్యోతి): విదేశీ భక్తులు సంగీత సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తులను అలరింపచేశారు. సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ జోన్-8 పరిధిలోని దేశాల భక్తులు పర్తియాత్రతో సోమవారం ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. సాయంత్రం సాయికుల్వంతు సభామండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దివ్య హస్త పుష్పార్పణం పేరిట సంగీత నృత్యనాటికను ప్రదర్శించారు. భారతీయ సాంప్రదాయ వేషధారణతో నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. సత్యసాయి ప్రేమతత్వం, ఆధ్యాత్మిక బోధనలపై నాటికతో భక్తులను అలరించారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.





నాటికలో ఓ సన్నివేశం

జడ్పీలో కోల్డ్‌వార్..!

గాడితప్పుతున్న పాలన 6

తొలగని సందిగ్ధత

గ్రేడ్-1 వీఆర్ఓల బదిలీలకు అంతరాయం 7

ఫిర్యాదులను పరిష్కరిస్తాం: డీఎస్పీ

పుట్టపర్తి రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): చట్ట పరిధిలో ఉన్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తామని డీఎస్పీ హేమంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదిదారుల నుంచి డీఎస్పీ 58 వినతులను స్వీకరించారు. ఫిర్యాదిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి సత్వరమే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో లీగల్ సెల్ అడ్వైజర్ సాయినాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న బాధితులు

చేయి తడిపితేనే..!

బిల్లులు కావాలంటే తప్పదు



ఇక్కడ కాలువ పక్కన వెంచర్ కోసం అనుమతికి రూ.లక్షల్లో ముడుపులు ముట్టజెప్పారు

డిపాజిట్ సొమ్ము ఇవ్వాలన్నా అంతే..!

'నీరు-చెట్టు' కాంట్రాక్టర్లకు తప్పని తిప్పలు

పీక్కుతింటున్న మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పని ఏదైనా చేయి తడపందే చేసేది లేదని మైనర్ ఇరిగేషన్ శాఖలోని కొందరు ఇంజనీర్లు తెగేసి చెబుతున్నారు. పెండింగ్ బిల్లులు చేయాలన్నా, డిపాజిట్ సొమ్ము తిరిగి ఇచ్చేయాలన్నా 'మామూలే' అంటున్నారు. దీంతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే న్యాయం జరుగుతుందని ఏళ్ల తరబడి ఎదురుచూసిన కాంట్రాక్టర్లు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. టీడీపీ హయాంలో, 2014-19 మధ్య కాలంలో పనిచేసిన నీరు-చెట్టు బిల్లులను వైసీపీ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది. 2024లో కూటమి అధికారంలోకి వచ్చాక ఆ బిల్లులను చెల్లించేందుకు అంగీకరించింది. కానీ, 'దేవుడు వరమిచ్చినా..' అన్నట్లుగా తయారైంది కాంట్రాక్టర్ల పరిస్థితి. జిల్లాలో రూ.40 కోట్ల వరకు పెండింగ్ బిల్లులు ఉండగా, ఇప్పటి వరకు రూ.20 కోట్ల వరకు చెల్లించేశారు. మిగిలిన రూ.20 కోట్ల బిల్లులు, డిపాజిట్ మొత్తాన్ని పొందేందుకు బాధిత కాంట్రాక్టర్లు ఇంజనీర్లకు ముడుపులు ముట్టజెప్పాల్సి వస్తోంది. ఇటీవల ఓ కాంట్రాక్టర్, ఇంజనీర్ మధ్య బిల్లులు, డిపాజిట్ విషయంలో వాగ్వాదం జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది. కాగా, వరద ముంపుకు గురయ్యే ప్రాంతాల్లో వెంచర్లకు అనుమతి ఇస్తూ, కొందరు రూ.లక్షలు దండుకుంటున్నారు.

ఇంకా ఎదురుచూపులే..

టీడీపీ ప్రభుత్వంలో 2014-19 మధ్య కోట్లాది రూపాయల నీరు-చెట్టు పనులను చేశారు. ఉమ్మడి జిల్లాలో ఐదేళ్లలో సుమారు రూ.300 కోట్ల పనులను కాంట్రాక్టర్లు చేశారు. వంకలు, వాగులలో పూడికతీత, ముళ్ల పొదల తొలగింపులు, పర్కులేషన్ ట్యాంకుల నిర్మాణం వంటి పనులు ఇందులో ఉన్నాయి. 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో కాంట్రాక్టర్లకు గడ్డుకాలం మొదలైంది. నీరు-చెట్టు బిల్లుల్లో రూ.150 కోట్ల వరకు బిల్లులు జిల్లాలో పెండింగ్‌లో పెట్టారు. దీంతో బాధితుల్లో కొందరు కోర్టును ఆశ్రయించి, బిలులుఉ పొందారు. మరి కొందరివి అలాగే ఉండిపోయాయి. 2024లో కూటమి అధికారంలోకి రావడంతో బాధితులు ప్రభుత్వాన్ని ఆశ్రయించారు. పెండింగ్‌లో ఉన్న రూ.40 కోట్ల బిల్లులను ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం అంగీకరించింది. కానీ, ఇంజనీర్లు 'సంతృప్తి' చెందితేగానీ ఆ సొమ్ము బాధిత కాంట్రాక్టర్లకు దక్కే పరిస్థితి లేకుండా పోయింది.

చేయి తడపాల్సిందేనా..?

కూడేరు మండలానికి చెందిన ఓ కాంట్రాక్టర్ గతంలో నీరు-చెట్టు కింద సుమారు రూ.50 లక్షల పనులు (మిగతా 6వ పేజీలో...)

బిల్లుల కోసం నిరీక్షణ..!

పేరుకుపోయిన 'పల్లెపండుగ' బకాయిలు
పలుచోట్ల అసంపూర్తిగా నిలిచిన పనులు
శింగనమల నియోజకవర్గంలో రూ.15 కోట్లు పెండింగ్
లబోదిబోమంటున్న తెలుగు తమ్ముళ్లు

బుక్కరాయసముద్రం, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు సీసీ రోడ్డు పనులంటే కిందిస్థాయి నాయకులు, కాంట్రాక్టర్లు, కార్యకర్తలు ఎగబడేవారు. ఏ ప్రభుత్వం ఉంటే.. ఆ పార్టీ నాయకుల్లో తీవ్ర పోటీ ఉండేది. సంబంధిత ప్రజాప్రతినిధులకు 10 శాతం పర్సెంటేజీ ఇచ్చి మరీ పనులు దక్కించుకునేవారు. అదే పనులకు ఇప్పుడు నాయకులు, కాంట్రాక్టర్లు ముందుకు రాలేని పరిస్థితి నెలకొంది. సకాలంలో పనులు పూర్తిచేసి రికార్డు చేయించినా... బిల్లులు ఎప్పుడు వస్తాయో తెలియక ఎదురుచూడాల్సి వస్తోంది. పల్లెపండుగ పేరుతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి రూ.17 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు అభివృద్ధి పనులు మంజూరు చేసింది. శింగనమల నియోజకవర్గానికి రూ.16.47 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ప్రభుత్వం వచ్చిన జోష్‌లో టీడీపీ కార్యకర్తలు సీసీ రోడ్డు పనులు చేయడానికి పోటీ పడ్డారు. వెంటనే బిల్లులు వస్తాయన్న ఆశతో చకచకా పూర్తి చేశారు. కానీ బిల్లులు అందకపోవడంతో నిరుత్సాహ పడ్డారు. ఆరు మండలాల్లో 75 శాతం పనులు పూర్తి చేసి ఎనిమిది నెలలయింది. అప్పులు చేసి మరీ కాంట్రాక్టర్లు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేపట్టారు. బిల్లులు ఎప్పుడొస్తాయో తెలియక నాయకులు, కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు.

అరకొరే విడుదల

గత ఏడాది అక్టోబరు 14 నుంచి పల్లెపండగ పేరిట గ్రామ సభలు నిర్వహించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర నిర్మాణాలు చేపట్టేందుకు వినతులు స్వీకరించారు. జనవరి, ఫిబ్రవరిలో పూర్తయిన పనుల బిల్లులను తొలిదశలోనే అధికారులు అప్‌లోడ్ చేశారు. నాలుగైదు నెలలు దాటినా కాంట్రాక్టర్లకు తొలి దశ నిధులు విడుదల కాలేదు. కొన్ని చోట్ల పనులు చేసేందుకు నియోజకవర్గంలో ముందుకు రాలేదు. ఇప్పటి వరకు బుక్కరాయసముద్రం మండలంలో రూ.30లక్షలు, గార్లదిన్నెలో రూ.20.50 లక్షలు, నార్పలలో రూ.66.50 లక్షలు, పుట్లూరులో రూ.61 లక్షలు, శింగనమలలో రూ.14 లక్షలు, యల్లనూరు మండలంలో రూ. 26 లక్షలు నిధులు అలాగే నిలిచిపోయాయి. కొన్ని చోట్ల మందకొడిగా సాగుతున్నాయి. 2014-19 మధ్య చేసిన పనులకు బిల్లులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే బిల్లులు కోసం నిరీక్షణ చేయక తప్పలేదని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెపండుగ కింద ఆరు మండలాలకు 338 పనులుకు సంబంధించి రూ. 16కోట్ల 47లక్షల 50వేలు మంజూరయ్యాయి. ఇందులో రూ.కోటి మాత్రమే నిధులు విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఇంకా రూ.15 కోట్ల పైగా కాంట్రాక్టర్లకు బిల్లులు రావాల్సింది.


బుక్కరాయసముద్రం మండలంలో వేసిన సీసీ రోడ్డు (ఫైల్)

ప్రభుత్వానికి నివేదిక పంపాం

పల్లెపండుగ కింద చేపట్టిన పనులకు సంబంధించి బిల్లుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక పంపించాం. త్వరలోనే నిధులు మంజూరవుతాయి. నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం. రెండో విడత కింద పల్లె పండుగకు మరో రూ.16 కోట్ల నిధులు నియోజకవర్గానికి మంజూరు కానున్నాయి.

- కృష్ణజ్యోతి, డీఈ, పంచాయతీరాజ్ శాఖ

పరీక్షలను ఏకరీతిలో నిర్వహించాలి: డీఈఓ

అనంతపురం విద్య, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే ప్రైవేట్ పాఠశాలలోను ఏకరీతిలో పరీక్షలు నిర్వహించాలని డీఈఓ ప్రసాద్‌బాబు ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డీసీఈబీ సమావేశ మందిరంలో ప్రైవేట్ స్కూల్స్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యాసంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. పరీక్షల నిర్వహణ, ప్రశ్నపత్రం ఎంపికలోకూడా ఈసారి మార్పులు తీసుకు వచ్చిందని వివరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇక నుంచి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలో ఒకే రీతిలో పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఏసీ గోవిందనాయక్, ఏడీ మునీర్, డిప్యూటీ డీఈఓలు మల్లారెడ్డి, శ్రీనివాసులు, డీసీఈబీ కార్యదర్శి గంధం శ్రీనివాసులు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్స్ సంఘాల నాయకులు కుసుమా పుల్లారెడ్డి, నాయుడు, రాఘవేంద్ర, నాగరాజు, బెళుగుప్ప శ్రీనివాసులు, రవిచంద్రారెడ్డి, రమణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రామచంద్ర, భాస్కరరెడ్డి, రఫీ పాల్గొన్నారు.


గుడిబండలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు వంగలపూడి అనిత, సవిత

మా ప్రభుత్వంలో అక్రమ అరెస్టుల్లేవ్

(5వ పేజీ తరువాయి)

నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం మడకశిర పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ రత్నతో కలిసి తనిఖీ చేశారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట: మంత్రి సవిత



ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు మంత్రి సవిత పేర్కొన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయానికి 9 గంటలు నాణ్యమైన విద్యుత్ , ఎరువులు అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అధికారంలోకి రాగానే రూ.3వేల నుంచి రూ.4వేలకు పింఛను పెంచామన్నారు. తల్లికి వందనం అందించామన్నారు. త్వరలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఇలా అన్నీ హామీలు నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలో గజదొంగలు ఇంకా ఉన్నారని, వారిని త్వరలో పట్టుకొని, చట్టప్రకారంగా శిక్షిస్తామన్నారు. వైసీపీ శవ , చిల్లర రాజకీయాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాము కానుకే ప్రస్తుతం ప్రజల వద్దకు రాగల్గుతున్నట్లు వెల్లడించారు. వైసీపీ పాలనలో దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతి తప్ప అభివృద్ధి ఎక్కడ ఉందని ప్రశ్నించారు.

అభివృద్ధిలో తేడా చూపిస్తాం: ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



మడకశిర నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎస్. రాజు పేర్కొన్నారు. 2024కు ముందు తరువాత అన్న విధంగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు సారథ్యంలో అవినీతికి ఆస్కారం లేకుండా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గుండుమల పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు త్వరలో వక్క మార్కెట్ నిర్మాణానికి భూమి పూజ చేస్తారన్నారు. హంద్రీనీవా సమాంత కాలువ ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఉన్నాయని, త్వరలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కాలువలపై పర్యటన చేయనున్నట్లు తెలిపారు.

ఇచ్చిన మాట నిలుపుకున్న ప్రభుత్వం

● గుండుమల తిప్పేస్వామి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు తోనే యువతకు భవిషత్తు అని నమ్మిన చంద్రబాబు అందుకు అను గుణంగా పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నా రని పేర్కొన్నారు. గత పాలకులు చేసిన అవినీతి, అక్రమాలను బయటపెడుతుంటే తట్టుకోలేక ఎదురుదాడికి దిగుతున్నారన్నారు. వైసీపీకి భవిషత్తు లేదని, అనేక మంది నాయకులు, ఆపార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, ఏడీసీసీ బ్యాంకు చైర్మన్ కేశవరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి, నగర పంచాయతీ చైర్మన్ నరసింహరాజు, సింగల్‌విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప తదితరులు పాల్గొన్నారు.

అహిర్ రెజిమెంట్ సాధనే లక్ష్యం

● అఖిల భారత యాదవ మహాసభ నాయకుడు శేషపాణి యాదవ్



మీడియాతో మాట్లాడుతున్న శేషపాణి యాదవ్

అనంతపురం టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): భారత సైన్యంలో అహిర్ రెజిమెంట్ సాధనే తమ లక్ష్యమని అఖిల భారత యాదవ మహాసభ సీనియర్ నాయకుడు శేషపాణి యాదవ్ అన్నారు. లక్ష్య సాధన కోసం అఖిల భారత యాదవ మహాసభ సూచనలతో జూన్ 13న బిహార్‌లో రాజ్ కలశయాత్రను ప్రారంభించామని తెలిపారు. ఈ యాత్ర సోమవారం అనంతపురం జిల్లా కేంద్రానికి చేరుకుంది. తపోవనం సర్కిల్‌లో జిల్లా యాదవ సంఘం నాయకులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి రామ్‌నగర్‌లోని నక్కా రామారావు యాదవ భవన్ వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణ భగవానుడి ముందు కలశాన్ని ఉంచి పూజలు నిర్వహించారు. యాత్ర పర్యవేక్షకుడు, అఖిల భారత యాదవ మహాసభ సీనియర్ నాయకుడు శేషపాణి యాదవ్ మీడియాతో మాట్లాడారు. 1962లో భారత భూభాగాన్ని దురాక్రమించేందుకు చైనా సైనికులు 5 వేల మంది వచ్చారని, వారిని 150 మంది యాదవ సైనికులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఆ పోరాటంలో 113 మంది చైనా సైనికులను మట్టుబెట్టిన యాదవ సైనికులలో 114 మంది అమరులయ్యారని అన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో సచిన్ యాదవ్ వీరమరణం పొందారని, దేశ రక్షణ కోసం యాదవ సోదరులు వారసత్వాన్ని కొనసాగించాలనే సంకల్పంతో ఉన్నారని అన్నారు. భారత సైన్యంలో అన్ని కులాల పేరుతో రెజిమెంట్‌లు ఉన్నాయని, ఒక్క యాదవులకు మాత్రమే రెజిమెంట్ లేకపోవడం శోచనీయమని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యాదవులందరినీ కలుపుకుని నవంబరు 18న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అహిర్ రెజిమెంట్ సాధనకోసం పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు మహేశ్వరి యాదవ్, యాదవ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

టమోటా కిలో రూ.33

అనంతపురం రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో సోమవారం కిలో టామోటా గరిష్ఠంగా రూ.33తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనిష్ఠంగా రూ.13తో, సరాసరి ధర రూ.23తో విక్రయాలు జరిగాయన్నారు. మార్కెట్‌కు 2100టన్నుల టమోటాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

చీనీ టన్ను రూ.15వేలు

అనంతపురం నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.15వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.3వేలు, సరాసరి ధర రూ.10వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 936 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ ఇన్‌చార్జ్ డీడీగా కుష్బూ కొఠారి

అనంతపురం విద్య, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఎస్సీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ డీడీ బాధ్యతలను బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారికి అప్పగించారు. నాలుగు నెలల క్రితం ఇక్కడ పనిచేస్తున్న డీడీ ప్రతాప్‌సూర్యనారాయణరెడ్డి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు ఎవరినీ నియమించలేదు. దీంతో ఈ శాఖలో ఇన్‌చార్జిల పాలనే కొనసాగుతోంది. ఇంతవరకు డీటీడబ్ల్యూఓ రామాంజనేయులు ఎస్సీ వెల్ఫేర్‌కు ఇన్‌చార్జ్ డీడీగా కొనసాగుతూ వచ్చారు. ఇపుడు ఆయన బదిలీ కావడంతో ఎస్సీ వెల్ఫేర్‌శాఖ ఇన్‌చార్జ్ డీడీ బాధ్యతలను బీసీ వెల్ఫేర్‌శాఖ డీడీ కుష్బూ కొఠారికి అప్పగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

బాధ్యతలు చేపట్టిన డీటీడబ్ల్యూఓ శ్రీనివాసరావు

అనంతపురం విద్య, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయనను నెల రోజుల క్రితం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి ఇక్కడికి డీటీడబ్ల్యూఓగా ప్రభుత్వం నియమించింది. ఉత్తర్వులు వచ్చి నెల రోజులైనా రాకపోవడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం జిల్లాకు చేరుకున్నారు. తొలుత ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణశర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డీటీడబ్ల్యూఓ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సూపరింటెండెంట్ సురేష్‌తో పాటు ఇతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

● **రామాంజనేయులు రిలీవ్**

ఇప్పటి వరకు ఇక్కడ డీటీడబ్ల్యూఓగా ఉన్న రామాంజనేయులు రిలీవ్ అయ్యారు. కొత్త డీడీగా శ్రీనివాసరావు రావడంతో ఆయనకు చార్జ్ ఇచ్చి రిలీవ్ తీసుకున్నారు. రామాంజనేయులు పంచాయతీరాజ్‌శాఖకు చెందినవారు. ఆయనకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలని ఉన్నతాధికారులు ఉత్తర్వులు ఇచ్చారు.

ఘనంగా మస్తాన్ వలి గంధం

గుంతకల్లు టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పాతగుంతకల్లులో వెలసిన హజరత్ సయ్యద్ మస్తాన్ వలి 390 ఉరుసు ఉత్సవాల సందర్భంగా సోమవారం ఘనంగా గంధం సమర్పించారు. పాత గుంతకల్లులో నివాసం ఉంటున్న గణాచారి నాగభూషణంరెడ్డి ఇంటి నుంచి వేకువజామున స్వామి వారి గంధాన్ని తీసుకుని దర్గాకు చేరుకున్నారు. పాతగుంతకల్లు శివాలయంలో ఉన్న బావిలో నీటిని బిందెలతో తీసుకుని అశ్వం పాదాలకు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ముజావర్లు స్వామి పేరట ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంధాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దర్గా ఆవరణం, పాతగుంతకల్లు రోడ్డు భక్తులతో కిక్కిరిసింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామికి చాదర్, చక్కెర, లడ్డు, టెంకాయలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. గంధాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుమ్మనూరు నారాయణస్వామి, నాయకులు బండారు రామన్నచౌదరి, బండారు ఆనంద్ దర్శించుకున్నారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐ ఏపీ మస్తాన్, ఎస్ఐలు టీపీ వెంకటస్వామి, రాఘవేంద్రప్ప ఆధ్వర్యంలో బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ షేక్ రహీంహుసేన్, తదితరులు పాల్గొన్నారు.



గంధం తీసుకువస్తున్న భక్తులు, స్వామికి గంధం సమర్పిస్తున్న ముజావార్లు

తమ్ముళ్లూ.. ఏమిటిది..?

(5వ పేజీ తరువాయి)

కూడా ఉపాధి కూలీల అవతారమెత్తారు. పనులకు వెళ్లకుండా సొమ్ము కాజేశారు.

● బుక్కపట్నం మండలం కొండాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ అనంతపురం నగరంలోని ఓ కార్పొరేట్ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు. తన భర్తతో కలిసి ఐదేళ్ల నుంచి కరువు పనులకు వెళ్లినట్లు మస్టర్లు సృష్టించి సుమారు రూ.లక్ష తీసుకున్నారు.

● బుక్కపట్నం మండలంలో ఓ గ్రామానికి చెందిన మాజీ డీలరు, ఆయన కుటుంబ సభ్యులు కూడా ఉపాధి కూలీల ముసుగులో భారీగా సొమ్ము కాజేశారు. క్రిష్టాపురం గ్రామానికి చెందిన ఓ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ కూడా కూలీల అవతారమెత్తి అందినకాడికి దోచుకున్నారు. జిల్లాలోని ప్రతి పంచాయతీలో ఇలాంటి అవినీతి, అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.

వారే కీలకం..

ఉపాధి పథకం అమలులో ఫీల్డ్, టెక్నికల్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో ముఖ్య పాత్ర పోషిస్తారు. ఇదే అదనుగా వీరిలో కొందరు దొంగ మస్టర్లతో రూ.లక్షలు కొల్లగొడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులను తమ స్వార్థం కోసం వాడుకుంటున్నారు. పేదలకు దక్కాల్సిన ఫలాలను పక్కదారి పట్టిస్తున్నారు. పుట్టపర్తి మండలంలో ఓ టీడీపీ నాయకుడికి మేలు చేయడానికి ఓ టెక్నికల్ అసిస్టెంట్ ప్రత్యేకంగా పనిచేస్తున్నాడు. వైసీపీ హయాం నుంచి జిల్లా కేంద్రం చుట్టు పక్కల మండలాల్లోనే విధులు నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం బుక్కపట్నం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఈ టెక్నికల్ అసిస్టెంట్ భారీగా అక్రమాలకు పాల్పడినా, అధికార పార్టీ నాయకుల అండతో నెట్టుకొస్తున్నాడు. నాయకులను ప్రసన్నం చేసుకునేందుకు కొందరు టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు వారు చెప్పిన పనులకు దొంగ మస్టర్లను రాసి, బిల్లులు చేయిస్తున్నారు.

మాట వింటే సరి..

ఉపాధి పథకంలో తమ అవినీతి అక్రమాలకు సహకరించని అధికారులను కొందరు అధికార పార్టీ నాయకులు బదిలీ చేయిస్తున్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో తమకు అనుకూలంగా మామిడిచెట్ల బిల్లులను చేయలేదని ఓ మండల స్థాయి అధికారిని బదిలీ చేయించారు. పుట్టపర్తి మండలంలో అధికార పార్టీ నాయకులకు అండగా నిలిచిన ఓ మహిళా అధికారి సస్పెండ్ అయినా, తిరిగి విధుల్లో కొనసాగేలా చక్రం తిప్పారు.

మామూళ్ల మత్తు

ఉపాధి పథకంలో అవినీతిని అరికట్టాల్సిన అధికారుల్లో కొందరు మామూళ్ల మత్తులో జోగుతున్నారు. ప్రతి పంచాయతీ నుంచి వారానికి రూ.10 వేలు చొప్పున జిల్లా అధికారులకు కొందరు మామూళ్లు పంపుతున్నట్లు సమాచారం. దీంతో ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్లపై అవినీతి ఆరోపణలు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

ప్రభుత్వానికి చెడ్డపేరు

ఫీల్డు, టెక్నికల్ అసిస్టెంట్లతో కలిసి ఉపాధి పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న కొందరు నాయకుల కారణంగా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని కార్యకర్తలు వాపోతున్నారు. పేదరికంలో ఉన్న తామే కూలి పనులకు వెళ్లి బిల్లులు పెట్టుకుంటున్నామని, కానీ సంపన్నులైన నాయకులు పనులకు రాకుండానే వచ్చినట్లు దొంగ మస్టర్లు రాయిస్తున్నారని అంటున్నారు. కష్టపడుతున్న తమకంటే.. దొంగ మస్టర్లు రాయించుకునేవారే ఎక్కువగా సంపాదిస్తున్నారని అంటున్నారు.

తనిఖీ చేస్తున్నాం..



ఉపాధి పథకంలో అవినీతి, అక్రమాలను ఉపేక్షించం. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే ప్రత్యేక విజిలేన్స్ బృందాలతో తనిఖీలు చేస్తున్నాం. విచారణలో అవినీతికి పాల్పడినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.

- విజయేంద్రప్రసాద్, డ్వామా పీడీ



జిల్లా డ్వామా కార్యాలయం

జడ్పీలో కోల్డ్‌వార్..!

గాడితప్పుతున్న పాలన
ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఎంపీడీఓలు
శిక్షణకు వచ్చి కార్యవర్గ ఎన్నికల్లో నిమగ్నం
చోద్యం చూస్తున్న అధికారులు



అనంతపురం న్యూటౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఉన్నతాధికారుల మధ్య కోల్డ్‌వార్ నడుస్తోందన్న చర్చ సాగుతోంది. సీఈఓ శివశంకర్, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య మధ్య వివాదం ముదిరినట్లు జడ్పీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. కడప జిల్లాలో డీఎల్‌డీఓగా పనిచేస్తున్న వెంకటసుబ్బయ్య డిప్యూటీ సీఈఓగా వచ్చారు. సీఈఓగా పనిచేస్తున్న రామచంద్రారెడ్డిని కొన్ని నెలల క్రితం ఉన్నపలంగా బదిలీ చేయడంతో వెంకటసుబ్బయ్య కొన్నాళ్లపాటు ఇన్‌చార్జిగా వ్యవహరించారు. తరువాత శివశంకర్‌ను సీఈఓగా నియమించినా, వెంకటసుబ్బయ్య అన్నీ తానై వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. ఇన్‌చార్జి సీఈఓగా పనిచేసని సమయంలో కొంత మంది ఎంపీడీఓలను కోటరీగా చేసుకుని, అంతా తానై వ్యవహరిస్తున్నారన్న చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో సీఈఓను నియమించినా.. ఉన్నతాధికారి చేయాల్సిన పనుల్లో కూడా జోక్యం చేసుకుంటూ.. ఆయనను డమ్మీ చేస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా.. ఉన్నతాధికారుల మధ్య కోల్డ్‌వార్‌తో పాలన గాడితప్పుతోందన్న ప్రచారం జరుగుతోంది. వీరి వ్యవహారం తెలుసుకున్న కొంతమంది కింది స్థాయి సిబ్బంది కోటరీలుగా మారి ఎవరికి చెప్పాల్సినవి వారికి చెబుతూ.. పనులు చక్కదిద్దుకుంటున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. అదే తరహాలోనే వసూళ్ల పర్వానికి శ్రీకారం చుట్టారన్న చర్చ సాగుతోంది.

శిక్షణకు వచ్చి.. ఎన్నికల్లో నిమగ్నం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పంచాయతీ పురోగతి సూచిక 2.0లో భాగంగా మొదట సంబంధిత సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి అందుకు అనుగుణంగా ఆ అధికారుల ద్వారా మండల, గ్రామస్థాయిలో అమలు చేసేలా తగిన చర్యలు చేపడుతున్నారు. అలాంటిది శిక్షణకు వచ్చిన ఎంపీడీఓలు మంగళవారం దానిని గాలికొదిలి, కార్యవర్గ ఎన్నికలో నిమగ్నమయ్యారు. ఇదంతా ఉన్నతాధికారుల ముందే జరుగుతున్నా.. పట్టనట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది.

చేయి తడిపితేనే..!


మైనర్ ఇరిగేషన్ కార్యాలయం

(5వ పేజీ తరువాయి)

చేశారు. ఇందుకు గాను రూ.12.5 లక్షలు కాషన్ డిపాజిట్‌గా చేశారు. దీనికితోడు పనుల కోసం అధిక వడ్డీకి డబ్బులు తెచ్చి ఖర్చు చేశారు. కానీ ప్రభుత్వం మారడంతో ఐదేళ్ల పాటు బిల్లులు ఆగిపోయాయి. వడ్డీ కట్టుకోలేక పొలాన్ని అమ్మేసి అప్పు తీర్చారు. రూ.23 లక్షల వరకు పెండింగ్ బిల్లులు, రూ.12.5 లక్షల డిపాజిట్ కోసం ఏడాదిగా ఇంజనీరు చుట్టూ తిరుగుతున్నా పనికాలేదు. కాకమ్మ కథలు చెబుతూ కాలయాపన చేశారు. దీంతో విసిగిపోయిన బాధిత కాంట్రాక్టర్, ఇటీవల మైనర్ ఇరిగేషన్ కార్యాలయంలో సదరు ఇంజనీరుతో వాగ్వాదానికి దిగారు. ఆ శాఖ ఉన్నతాధికారి జోక్యం చేసుకుని, నచ్చజెప్పారు. ఇది మచ్చుకు ఓ సంఘటన మాత్రమే. ఇలాంటివి ఆ శాఖలో కోకొల్లుగా జరుగుతున్నాయి.

వెంచర్ల అనుమతికి..

కూడేరు మండలం గొట్కూరు వద్ద వెంచర్ వేయడానికి అనుమతి కోసం రూ.3 లక్షల వరకు ముడుపులు పుచ్చుకున్నట్లు సమాచారం. అదే ప్రాంతలో తాజా మరో వెంచరు వేయడానికి, పక్కనే ఉన్న ఇరిగేషన్ కాలువ ప్రభావం లేదని చూపడానికి భారీగా వసూలు చేసినట్లు తెలిసింది. కమ్మూరు నుంచి వచ్చే వర్షపు నీరు, వరద నీరు అగ్రిగోల్డ్ వెంచర్ మీదుగా నరసనాయునికుంట సమీపంలోని పెద్ద వాగులోకి వెళుతుంది. ఆ వాగుతో వెంచర్‌కు ఎటువంటి ప్రమాదం లేదని అనుమతి తీసుకోవడానికి మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లకు వెంచర్ యజమానులు భారీగా ముడుపులు ముట్టజెప్పినట్లు తెలిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాలవలు, వాగులు, వంకలలో వెంచర్లు వేయడానికి మైనర్ ఇరిగేషన్ ఇంజనీర్లు కొందరు ఇష్టానుసారంగా అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఫిర్యాదు చేస్తే చర్యలు..



మైనర్ ఇరిగేషన్‌లో గతంలో నీరు-చెట్టు కింద పనులు చేసిన కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్ ఉన్న మాట వాస్తవమే. ఉన్నతాధికారుల సూచనల మేరకు మంజూరైన బిల్లులను చెల్లిస్తున్నాం. ఇటీవల ఓ కాంట్రాక్టర్, ఇంజనీరు మధ్య వాగ్వాదం జరిగింది. ఇద్దరికీ సర్దిచెప్పిన మాట వాస్తవమే. ఇతరత్రా ఒత్తిళ్ళు, అదనంగా డబ్బులు అడిగినట్లు బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోం. గతంలో చేసిన నీరు-చెట్టు బిల్లులను కోర్టు లేదా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంజూరు చేసిన వెంటనే చెల్లించాలని సూచించాం. వరద ప్రభావం ఉండే ప్రాంతాలలో వెంచర్లు, నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదు.

- విశ్వనాథ్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ

రెండు ద్విచక్రవాహనాలు ఢీ

యువకుడి మృతి.. మరొకరి పరిస్థితి విషమం


కుళ్లాయప్ప (ఫైల్)

బుక్కరాయసముద్రం, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గాంధీనగర్ వద్ద రెండు ద్విచక్రవాహనదారులు ఢీ కొనడంతో బండారు కుళ్లాయప్ప (23) అనే యువకుడు మృతి చెందగా పవన్ అనే మరో యువకుడి పరిస్థితి విషమంగా మారింది. పోలీసులు తెలిపిన మేరకు.. మండల పరిధిలోని రేకలకుంట గ్రామానికి చెందిన బండారు నల్లప్ప కుమారుడు కుళ్లాయప్ప ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. అనంతపురంలోని ఓ ప్రైవేటు భవనంలో పని చేసేందుకు సోమవారం ఉదయం బయలుదేరాడు. అదే సమయంలోనే బుక్కరాయసముద్రం వైపు నుంచి గాంధీనగర్‌కు చెందిన బుల్లే పవన్ వస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. దీంతో తీవ్రంగా గాయపడిన ఇద్దరిని అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు. నార్పల మండలం నుంచి నైట్ డ్యూటీ ముగించుకుని అటు వైపు నుంచి వస్తున్న ఎస్ఐ సాగర్ తన కారులోనే గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బండారు కుళ్లాయప్ప మృతి చెందగా.. బుల్లే పవన్‌కుమార్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బుక్కరాయసముద్రం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి


గంగాధరప్ప (ఫైల్)

పరిగి, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ధనాపురం క్రాస్‌వద్ద శిర-కొడికొండ హైవేలో డివైడర్‌ను ఢీకొని గంగాధరప్ప(41) అనే వ్యక్తి ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఎస్ఐ రంగడు యాదవ్ తెలిపిన వివరాల మేరకు.. లేపాక్షి మండలం వడ్డిపల్లికి చెందిన గంగాధరప్ప ఆదివారం పావగడ తాలూకా పి.అచ్చంపల్లికి ద్విచక్రవాహనంలో వెళ్లి తిరుగు ప్రయాణంలో ధనాపురం క్రాస్‌వద్ద డివైడర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108 సాయంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. భార్య సునందమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

జేసీ ప్రభాకర్‌రెడ్డిపై కలెక్టర్‌కు ఫిర్యాదు


కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న అధికారుల సంఘాల నాయకులు

పుట్టపర్తి టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనంతపురం డీపీఓ నాగరాజునాయుడుపై తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చేసిన పరుష వ్యాఖ్యలను ఖండిస్తూ జిల్లా ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు సోమవారం కలెక్టర్ టీఎస్ చేతన్‌కు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎంపీడీఓల సంఘం అధ్యక్షుడు నరేంద్ర మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఉన్నత ఉద్యోగి అయిన డీపీఓ పట్ల అనుచితగా ప్రవర్తించడం ఆయన స్థాయికి తగదన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తుంటారని అన్నారు. వారిని కించపరిచేలా మాట్లాడడం తగదన్నారు. జేసీ వ్యాఖ్యలు ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీశాయని అన్నారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధికారుల సంఘాల నాయకులు నరేష్‌కృష్ణ, నసీమా, నటరాజ్, రఘునాథ్‌గుప్త, నాగేశ్వర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఇందిరబాల, గోపాల్‌రెడ్డి, శ్రావణ్, ఓంప్రకాష్, గోపీనాథ్, రమణప్ప, మహేంద్ర తదితరులు ఉన్నారు.

చాకర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం


పూజలో పాల్గొన్న రైల్వే అధికారులు

సోమందేపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): గత కొన్నేళ్లుగా ఎదురుచూస్తున్న చాకర్లపల్లి రైల్వేస్టేషన్ సేవలు సోమవారం ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. రైల్వే అధికారులు పూజా కార్యక్రమాలు నిర్వహించి సేవలను ప్రారంభించారు. చేనేత వస్త్ర పరిశ్రమకు పేరొందిన సోమందేపల్లిలో నేతన్నలు తమ వ్యాపార కార్యకలాపాలను కొనసాగించేందుకు గతంలో చాకర్లపల్లి రైల్వేస్టేషన్‌ను వినియోగించుకునేవారు. విద్యార్థులు, సమీప గ్రామస్థులు ఈ స్టేషన్ నుంచి ప్రయాణం చేసేవారు. కొన్నేళ్ల క్రితం వివిధ కారణాలతో సేవలు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత యేడాది పెనుకొండ సమీపంలో తిమ్మాపురం వద్ద నూతనంగా నిర్మించిన రైల్వే ఓవర్‌బ్రిడ్జి ప్రారంభించడానికి వచ్చిన రైల్వేసహాయ మంత్రి సోమన్నను కలిసి ఎంపీ బీకే పార్థసారథి స్థానికులు ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన ఆయన యేడాది లోపు చాకర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం, బ్రిడ్జి పనులు పూర్తీచేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన నిధులు సమకూర్చడంతో మరమ్మతులు పూర్తీచేసుకుని రైల్వేస్టేషన్ సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. హైలెవెల్, ఫుట్‌ఓవర్‌బ్రిడ్జి, టికెట్ కౌంటర్, అన్నివిభాగాలను తీర్చిదిద్దడంతో ప్రజలకు రైల్వే సేవలు అందుబాటులోకి వచ్చాయి. రైల్వే అధికారులు నాగభూషణం, కిరణ్‌కుమార్, పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు.

వసతి గృహాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం విద్య, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు వసతి గృహాలలో ప్రవేశాలకు దరకాస్తు చేసుకోవాలని జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు అర్చన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఈ ప్రవేశాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతపురం హెచ్ఎల్‌సీ కాలనీలో బాలుర హస్టల్, అరవిందనగర్‌లో బాలికల హస్టల్ ఉన్నాయని వివరించారు. 100 మంది బాలురు, 50 మంది బాలికలకు అవకాశం ఉందని తెలిపారు. మూడో తరగతి నుంచి డిగ్రీ చదువుకునే శారీరక బధిరులు, అంధులు అర్హులన్నారు. ఉచిత వసతి, భోజనం, దుస్తులు, పుస్తకాలు, ట్రంకుపెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కాస్మోటిక్ చార్జీలు ఇస్తామని అన్నారు.

దొంగల ముఠా అరెస్టు

- రూ.19 లక్షల విలువైన వాహనాలు స్వాధీనం
- ఏడుగురిలో నలుగురు మైనర్లు
- జువైనల్ కోర్టుకు నిందితులు


వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

అనంతపురం క్రైం, జూలై 21(ఆంధ్రజ్యోతి): నకిలీ తాళాలతో ద్విచక్ర వాహనాలను చోరీ చేసే ముఠాను అనంతపురం టూటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఇళ్లు, పార్కులు, ఆసుపత్రులు, ఇతర ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన వాహనాలే లక్ష్యంగా చోరీ చేసే ఏడుగురు సభ్యులున్న ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.19లక్షల విలువైన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను జువైనల్ కోర్టుకు హాజరు పరిచారు. అనంతపురం డీఎస్పీ శ్రీనివాసరావు, టూటౌన్ సీఐ శ్రీకాంత్ యాదవ్, 4వ పట్టణ సీఐ జగదీష్, టూ టౌన్ ఎస్ఐ రుషీంద్రబాబుతో కలిసి సోమవారం రెండో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేకరులకు వివరాలు వెల్లడించారు.

ముఠా సభ్యులు వీరే..

ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన యతేంద్ర అలియాస్ శివ(20) టూవీలర్ల చోరీలో సిద్ధహస్తుడు. ఇతడిపై ఇప్పటికే 8 కేసులున్నాయి. అనంతపురం, ధర్మవరం, నల్లచెరువు, ఇతర ప్రాంతాల్లో రెండేళ్ల కిందట నుంచి టూవీలర్లు ఎత్తుకెళ్లిన కేసులున్నాయి. ఇతడితో పాటు ఆకుతోటపల్లి గ్రామానికే చెందిన యోగేశ్వర్‌రెడ్డి అలియాస్ యోగి(27), గంగానగర్‌కు చెందిన యశ్వంత్ కుమార్ అలియాస్ బన్నీ(19)తోపాటు మరో నలుగురు మైనర్లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. జల్సాలకు అలవాటు పడి వీరంతా నగరంలోని పలు ప్రాంతాల్లో టూవీలర్ల దొంగతనాలు చేసేవారు. నకిలీ తాళాలు ఉపయోగించి పార్కింగ్ చేసిన వాహనాలను సులువుగా ఓపెన్ చేసి ఎత్తుకెళ్లిపోతారు.

రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు

పోలీసులకు కొంతకాలంగా టూవీలర్ల చోరీలు తలనొప్పిగా మారాయి. వీటిపై టూటౌన్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపథ్యంలో సోమవారం ఉదయం నాయక్‌నగర్ వద్ద తనిఖీ చేస్తుండగా ఆటోలో అనుమానాస్పదంగా వెళ్తున్న ముఠా సభ్యులను పట్టుకున్నారు. వారిని విచారించగా చోరీల విషయం బయటపడింది. టూటౌన్, 4వ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 19 ద్విచక్రవాహనాలు చోరీ చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. వారి నుంచి రూ.19 లక్షల విలువైన ద్విచక్రవాహనాలు, ఒక లగేజీ ఆటో రికవరీ చేశారు. నిందితులను జువైనల్ కోర్టుకు హాజరు పరిచారు. నిందితుల అరెస్టులో కీలకంగా వ్యవహరించిన పోలీసులను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

తొలగని సందిగ్ధత

గ్రేడ్-1 వీఆర్‌ఓల బదిలీలకు అంతరాయం

గ్రీవెన్స్ ఏర్పాటు చేయకపోవడంలో ఆంతర్యమేంటో..?



అనంతపురం కలెక్టరేట్, జూలై 21(ఆంధ్రజ్యోతి): సచివాలయ ఉద్యోగుల బదిలీలన్నీ ముగిశాయి. కానీ ఇంకా డెప్యుటేషన్లపై వివాదం నడుస్తోంది. గ్రేడ్-1 వీఆర్‌ఓల బదిలీలపై సందిగ్ధం నెలకొంది. గ్రేడ్-2 వీఆర్వోల బదిలీలు చేపట్టినా గ్రేడ్-1 వీఆర్వోల బదిలీలు నిలిచిపోయాయి. దీంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా జిల్లా కలెక్టర్ శిక్షణ నిమిత్తం ముస్సోరీకి వెళ్లడంతో బదిలీలు ఇప్పుడే జరిగేలా లేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగులకు గత నెల 30లోపు బదిలీల ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ మరో వారం రోజులు ఆలస్యమైంది. దీంతో గ్రేడ్-1 వీఆర్‌ఓలు సచివాలయాల్లోనే పని చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 600 మంది

ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపు 600మంది గ్రేడ్-1 వీఆర్వోలు పని చేస్తున్నారు. వీరిలో 80 నుంచి 100మంది వరకు ఒకే చోట ఐదేళ్లు పూర్తయినవారున్నారు. మెడికల్, స్పౌజ్ ఇతర కారణాలతో బదిలీపై వెళ్లాలనుకునే వారు 200మంది వీఆర్వోలున్నట్లు తెలిసింది. బదిలీలు జరగకపోవడంతో ఆ వర్గాలకు ఎదురుచూపే మిగిలింది. జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు, డిప్యూటీ తహసీల్దార్ల బదిలీలను జేసీ, డీఆర్‌ఓల ఆధ్వర్యంలో చేపడతారు. వీఆర్‌ఓ, తహసీల్దార్లను కలెక్టర్, డీఆర్‌ఓల ఆధ్వర్యంలో చేస్తారు. కలెక్టర్ ముస్సోరీకి శిక్షణకు వెళ్లడంతో గ్రేడ్-1వీఆర్‌ఓల బదిలీలు ఎప్పుడు జరుగుతాయనేది ప్రశ్నగానే మిగిలిపోయింది.

అడుతారనేనా..?

ప్రతి నెలా మూడో శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించాలి. తాజాగా ఈనెల18న ఉద్యోగుల గ్రీవెన్స్ రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. కానీ జిల్లాలో జరగలేదు. వీఆర్వోల బదిలీలపై ఉద్యోగులు అడుగుతారనే ఉద్దేశంతోనే గ్రీవెన్స్ నిర్వహించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరి ఉద్యోగులు ప్రశ్నకు అధికారులు ఏం సమాధానమిచ్చేవారో తెలియదు కానీ గ్రీవెన్స్ మాత్రం రద్దయింది. గ్రీవెన్స్ నిర్వహించకపోవడం వెనుక అధికారుల ఆంతర్యమేంటో వారికే తెలియాలి.

జీతాలు ఇంకా రాలే..!

అప్‌గ్రేడ్ హైస్కూళ్ల పాత టీచర్లకు అందని వేతనాలు

కొత్త హెచ్‌ఎంలకు పొజిషన్ ఐడీలు రాకపోవడమే కారణం

అనంతపురం విద్య, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఈఏడాది అప్‌గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాల టీచర్లు జూన్ నెల జీతాల కోసం నేటికీ ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం ఈసారి అనేక ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేసింది. విద్యాశాఖ అధికారిక లెక్కల మేరకు ఉమ్మడి జిల్లాలో 78 ప్రాథమికోన్నత పాఠశాల లను అప్‌గ్రేడ్ చేశారు. ఇలా అప్‌గ్రేడ్ అయిన ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక గ్రేడ్-2 హెచ్‌ఎంను కేటాయించి, ఇటీవల జరిగిన బదిలీలలో అక్కడ పోస్టును కేటాయించారు. ఇంతవరకు బాగానే ఉన్నా, అక్కడ పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు జూన్ జీతాలు ఇప్పటికీ అందలేదు. అందరికీ ఈనెల ఒకటో తేదీనే జీతాలు పడ్డాయి. కానీ ఇక్కడ పని చేస్తున్నవారికి రాలేదు. అప్‌గ్రేడ్ కాని స్కూళ్లలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు గతంలో ఎంఈఓ డీడీఓగా వ్యవహరిస్తు, జీతాలు చేసేవారు. ఇపుడు హైస్కూల్ కావడంతో పాటు ఆపాఠశాలలకు హెచ్‌ఎంను కేటాయించారు. అక్కడ జీతాలు చేయడానికి హెచ్‌ఎం డీడీఓగా వ్యవహరిస్తారు. అయితే అక్కడకు వచ్చిన హెచ్‌ఎంలకు డీడీఓగా కోడ్‌లు ఇచ్చారు. కానీ పొజిషన్ ఐడీలు రాకపోవడంతో కొత్తగా వచ్చిన హెచ్‌ఎంలకు జీతాల బిల్లులు పెట్టడానికి అవకాశం లేకుండా పోయింది. దీంతో అప్‌గ్రేడ్ కాకముందు నుంచి అదే పాఠశాలలో పని చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు గతనెల జీతాలు ఇప్పటివరకు అంద కుండా పోయాయి.

ఎంఈఓల ద్వారానే ఇప్పించండి

ఈనెల జీతాలు అందకపోవడంతో వివిధ రకాల బ్యాంకు రుణాల ఈఎంఐలు, పిల్లల స్కూల్ ఫీజులు, కుటుంబ అవసరాలు తీర్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అప్‌గ్రేడ్ కాకమునుపు మాకు ఎంఈఓలు డ్రాయింగ్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తూ జీతాలు చేసేవారు. ఇపుడు క్యాడర్‌స్ట్రెంత్, పొజీషన్‌ఐడీ కేటాయింపులో ఆలస్యమౌతోంది. దీంతో వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఈనెల గతంలో మాదిరే ఎంఈఓల ద్వారానే జీతాలు ఇప్పించి, మా ఇబ్బందులు తీర్చాలి.

- మహ్మద్‌రఫీ, ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

పచ్చి రొట్టతో ఎరువులు ఆదా

ఇన్‌చార్జ్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ

అనంతపురం కలెక్టరేట్, జూలై 21(ఆంధ్రజ్యోతి): పచ్చిరొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా అవుతాయని ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ అన్నారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్టకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ... పచ్చిరొట్ట ఎరువుతో మట్టికి జీవం వస్తుందన్నారు. పచ్చిరొట్ట ఎరువుల ద్వారా నేలసారం పెరుగుతుందని, నేల నిర్మాణం పటిష్టమవుతుందని, నేల ఆరోగ్యకరంగా ఉంటుందని వివరించారు. జీవన ఎరువులు వినియోగిస్తే 10 శాతం ఎరువులు ఆదా చేయవచ్చని, జీవన ఎరువులతో పంటకు బలం చేకూరుతుందన్నారు. జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్) వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువులు, కీటక నాశకాలతో కలిపి వేయకూడదని, నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని సూచించారు.

8 మంది బధిరులకు టచ్ ఫోన్లు పంపిణీ

వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది బధిరులకు టచ్ ఫోన్లను ఇన్‌చార్జ్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఒక్కొక్కటి రూ.15వేల విలువైన టచ్ ఫోన్లను ఇంటర్ అర్హత కలిగిన 8 మంది బధిరులకు టచ్ ఫోన్లను అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డీఆర్‌ఓ మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల శాఖ ఏడీ అర్చన, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పనుల్లో పురోగతి కనిపించాలి

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

ఇంజనీర్లతో సీఈ సమీక్ష


సమీక్షలో మాట్లాడుతున్న సీఈ

అనంతపురం న్యూటౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న త్వరితగతిన పూర్తి చేయాలని చీఫ్ ఇంజనీర్ అశోక్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం, కర్నూలు జిల్లాలకు సంబంధించిన పీఐయూ ఇంజనీర్లతో పీఆర్ ఎస్ఈ కార్యాలయంలో సీఈ అశోక్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. పీఐయూలో అమలు అవుతున్న ఏపీఆర్ఆర్‌పీ (ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్టు)లో అమలు జరుగుతున్న ప్రాజెక్టులకు సంబంధించి ఒక్కొక్కటిగా సమీక్షించారు. 138 రోడ్లు అనుమతులు పొందగా రూ.209 కోట్లతో పనులు చేపట్టారు. ఇందులో 52 పనులు పూర్తి చేశారు. మరో 42 పనులు జరుగుతున్నాయి. 44 పనులకు సంబంధించి చాలా కాలంగా పురోగతి లేకపోవడంతో రద్దు చేశారు. రద్దు చేసిన వాటిని మార్చి చేసి వచ్చే ఏడాది మార్చి ఆఖరిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు పూర్తయిన వాటికి సంబంధించి రూ.101 కోట్లు ఖర్చు చేయగా.. 195.71 కిలోమీటర్ల పొడవుతో రోడ్ల నిర్మాణం చేపట్టారు. సత్యసాయి జిల్లాలో 230 రోడ్లకు సంబంధించి అనుమతులు పొందారు. రూ.194 కోట్లు కేటాయించారు. ఇందులో 119 పనులు పూర్తయ్యాయి. 28 పనులు నిర్మాణంలో ఉన్నాయి. 45 పనులు చాలా కాలంగా పెండింగ్ ఉండటంతో రద్దు చేశారు. పురోగతి లేని పనులను రద్దుచేసి, మార్చుచేసి వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. సమావేశంలో అనంతపురం ఇన్‌చార్జ్ ఎస్ఈ ప్రభాకర్‌రెడ్డి, ఈఎన్‌సీ కార్యాలయ ఈఈ రమణమూర్తి, సత్యసాయి జిల్లా ఈఈ శంకరయ్య, కర్నూలు ఈఈ వెంకటేష్, నంద్యాల ఈఈ రఘురామరెడ్డి, డీఈ లు నారాయణస్వామి, ఆనంద్‌బాబు, నాగేంద్రకుమార్, మదన్‌మోహన్, తిరుమలరెడ్డి, మధుప్రకాష్‌రెడ్డి, హనుమంతయ్య పాల్గొన్నారు.

14 మండలాల్లో వర్షం


అనంతపురం క్లాక్ టవర్ వద్ద కురుస్తున్న వర్షం

అనంతపురం అర్బన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 14 మండలాల్లో ఆదివారం వర్షం కురిసింది. అత్యధికంగా యాడికిలో 32.4 మీ.మీ వర్షపాతం నమోదైంది. పెద్దపప్పూరు 21.2, గుంతకల్లు 17.2, శింగనమల 5.8, తాడిపత్రి 5.2, పుట్లూరు 4.4, వజ్రకరూరు 4.0 మీ.మీ వర్షం కురిసింది. మిగతా మండలాల్లో 2.2 మీ.మీలోపు వర్షపాతం నమోదైంది. సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తారు వర్షం కురిసింది. అనంతపురం నగరం, గుత్తిలో ఓ మోస్తారు వర్షం పడింది. బెళుగుప్ప, కళ్యాణదుర్గం, కూడేరు, ఉరవకొండ, శెట్టూరు, ఆత్మకూరు, పుట్లూరు, శింగనమల తదితర మండలాల్లో చిరుజల్లులు పడ్డాయి.

హనుమాన్ దర్శన్‌కు ప్రత్యేక బస్సులు

అనంతపురం టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రీజియన్‌లోని వివిధ డిపోల నుంచి హనుమాన్ దర్శన్ కోసం బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సుమంత్ ఆర్ ఆదోని సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతియేటా శ్రావణ మాసంలో ఒకే రోజు మూడు ఆంజనేయస్వామి దేవాలయాలను దర్శించుకునేలా కసాపురం, మురడి, నేమకల్లు క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 26, 29, ఆగస్టు 2, 5, 9, 12, 16, 19వ తేదీల్లో బస్సు సర్వీసులు నడపుతామని అన్నారు. డిపోల వారీగా టికెట్ ధరలను నిర్ణయించామని పేర్కొన్నారు. ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కూడా ఉందన్నారు.

బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక

- రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాతినిధ్యం


ఎంపికైన బాల్ బ్యాడ్మింటన్ బాల, బాలికల జట్లు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ జట్లను ఎంపిక చేశారు. సోమవారం స్థానిక న్యూటౌన్ బాలుర జూనియర్ కళాశాలలో ఉమ్మడి జిల్లా స్థాయి జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఎంపికైన జట్ల వివరాలను జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ ప్రకటించారు. సబ్‌జూనియర్ బాలుర విభాగంలో హర్షవర్ధన్‌రెడ్డి, మనోజ్, అశోక్‌బాబు, సాయిప్రసాద్, శివాజీ, సాయిచరణ్, రామ్‌చరణ్, ధనుష్, శివచరణ్, నవదీప్, జయవర్ధన్, అభిలాష్, భానుప్రసాద్, శేఖర్ ఎంపికయ్యారు. బాలికల జట్టులో....హిమబిందు, భవాని, జ్యోతిక, అంజలి, చంద్రకళ, అమృత, భార్గవి, ప్రణీత, ప్రణయ, సుచిత్ర, నిత్య, సాయిజోష్ణవి, నవ్యశ్రీ, జయశ్రీ, దివ్యశ్రీ, విద్యారెడ్డి ఎంపికయ్యారు. జూనియర్ బాలుర విభాగంలో మదన్, జిలాన్, నిఖిల్, చిరంజీవి, రాజశేఖర్, హర్షవర్ధన్, అల్తాఫ్, సుధీర్, జగదీష్, ఇబ్రహీం, ప్రదీప్, చందు, వినయ్, బాలాజీకి చోటు దక్కింది. బాలికల విభాగంలో వెంకటలక్ష్మి, గౌతమి, మానస, గౌతమిబాయి, అమృత, చరిత, మహేశ్వరి, మదీనా, కమలాక్షి, లోకేశ్వరిబాయి, విద్యారెడ్డి, సింధూజా, జశ్విత ఎంపికయ్యారు. సీనియర్ పురుషుల విభాగంలో వెంకటేశులు, ఇమామ్, షరీఫ్, నారాయణ స్వామి, అశోక్, అనిల్, సునీల్, హరికృష్ణ, శ్రీనాథ్, దుర్గాసాయి, రవికి చోటు దక్కింది. సీనియర్ మహిళల విభాగంలో ...పావని, గంగోత్రి, హేమ, అమృత, లక్ష్మీదేవి, హరిత, నిఖిల, గౌతమి, వందన, వినీల, సుస్మిత, భారతి, వెంకటలక్ష్మి, మహేశ్వరి ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఆయా ప్రాంతాల్లో జరిగే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

ఆంధ్రా సీనియర్ క్రికెట్ జట్టు

ప్రాబబుల్స్‌లో ఐదుగురికి చోటు


గిరినాథ్‌రెడ్డి వినయ్‌కుమార్ దత్తారెడ్డి అర్జున్ టెండూల్కర్ రాజుకుళ్లాయప్ప

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీనియర్ రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌లో జిల్లాకు చెందిన ఐదుగురు క్రీడాకారులకు చోటు దక్కింది. గిరినాథ్‌రెడ్డి, వినయ్‌కుమార్, ఎంకే దత్తారెడ్డి, అర్జున్ టెండూల్కర్, రాజుకు ళ్లాయప్ప ఆంధ్రా సీనియర్ పురుషుల వన్డే రాష్ట్ర జట్టు ప్రాబబుల్స్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 23 నుంచి 26వ తేదీ వరకు విజయనగరంలో జరిగే పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రీడాకారులకు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి భీమలింగారెడ్డి అభినందనలు తెలిపారు.

బీజేపీ జిల్లా కమిటీ ఎంపిక

పుట్టపర్తిరూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్ సోమవారం ప్రకటించారు. బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా జ్యోతిప్రసాద్ (పుట్టపర్తి), జిల్లా ప్రధాన కార్యదర్శులుగా తలమర్ల హరికృష్ణ (పుట్టపర్తి), ఆమరా దేవేంద్ర (హిందూపురం), సాకే ఓబుళేసు (ధర్మవరం), జిల్లా ఉపాధ్యక్షులుగా కె.రాంమోహన్ (కదిరి), షేక్‌ముంతాజ్ (పెనుకొండ), తిరుమలేష్ (హిందూపురం), పురుషోత్తం (మడకశిర), జింకా రామాంజనేయులు (ధర్మవరం), కార్యదర్శులుగా డోలా రాజిరెడ్డి(ధర్మవరం), హనుమంతరెడ్డి (పుట్టపర్తి), రమ్య (పెనుకొండ), కుసుమ జయరాం (పుట్టపర్తి), టి. ఆనంద్, (కదిరి), వేణుగోపాల్ (పెనుకొండ), జిల్లా ఐటీ సెల్ కన్వీనర్‌గా వై. భాస్కర్ (పుట్టపర్తి), జిల్లా కోశాధికారి ముత్యాల సురేంద్రబాబు (పుట్టపర్తి)ను ఎంపిక చేశారు. నూతన కార్యవర్గం బీజేపీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని శేఖర్ పిలుపునిచ్చారు.

25 నుంచి ఆర్జిత కల్యాణోత్సవాలు

కదిరి, జూలై 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆర్జిత కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈఓ శ్రీనివాసరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 25, 27, 30, 31, ఆగస్టు 3, 4, 5, 10, 11, 12, 13, 18, 19, 20, 21, 24, 25 తేదీల్లో ఆర్జిత కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఒకరోజుకు ఐదు కళ్యాణం టిక్కెట్లు జారీ చేస్తామన్నారు. ఒక్కొక్క టిక్కెట్ ధర రూ.6,500 అన్నారు. ఒక టిక్కెట్‌పై ఐదుగురికి ప్రవేశం కల్పిస్తామని పేర్కొన్నారు.

అవినీతికి పాల్పడితే చర్యలు: డీఆర్వో

అనంతపురం కలెక్టరేట్, జూలై 21(ఆంధ్రజ్యోతి): చుక్కల భూములు, 22ఏ ఫైల్స్ పరిష్కరించే విషయంలో ఏ అధికారి అయినా అవినీతి పాల్పడితే విచారించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఆర్వో మలోల సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన, జేసీ, డీఆర్‌ఓలు, సంబంధిత తహసీల్దార్ల సమక్షంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటి వరకు గత మూడు సమావేశాల్లో 163 చుక్కల భూములు, 22ఏ ఫైల్స్‌ను పరిశీలించామన్నారు. ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

న్యూస్ బాక్స్


మడకశిరలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా మంత్రి సవితతో జిల్లా ఎస్పీ వీ.రత్న, పోలీసు సిబ్బంది - పుట్టపర్తి రూరల్

హనుమాన్ దర్శనానికి ప్రత్యేక బస్సులు

ధర్మవరం, జూలై 21(ఆంధ్రజ్యోతి):శ్రావణ మాసం సందర్భంగా ఉమ్మడి జిల్లా అనంతపురం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన కసాపురం, మురడి, నేమకల్లు ప్రాంతాల్లో వెలసిన ఆంజనేయస్వామి దర్శనానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేసినట్టు ఆర్టీసీ ధర్మవరం డిపో మేనేజర్ సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 26, 29, ఆగస్టు 2, 5,9,12,16, 19,23 తేదీల్లోని మంగళ, శనివారాల్లో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9959225859, 7382860418 నంబర్లను సంప్రదించాలని డీఎం సూచించారు.

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణపై సమావేశం

అమడగూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ తారకరామారావు విగ్రహారణపై సోమవారం తెలుగు తమ్ముళ్లు స్థానిక చౌడేశ్వరీ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి మాట్లాడు తూ ఈనెల 31న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా విగ్రహావ్కరణ చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, క్రిష్ణమూర్తి, క్రిష్ణారెడ్డి, రాజారెడ్డి, శ్యామ్ బాబునాయుడు, బీసీ సంఘం రమణ, పాల శీనా, కాడా సిద్దూ, కమ్మల భాస్కర్, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

పేదల విద్యకు మంత్రి ప్రోత్సాహం

● బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు

ధర్మవరం, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ తమ పిల్లలను చదివిం చుకోలేని తల్లిదండ్రులకు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అండగా నిలిచా రని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీశ్‌బాబు తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ.. గత వారం కొందరు తల్లిదండ్రులు ఎన్డీఏ స్థానిక కార్యాలయంలో మంత్రిని కలిసి తమ పిల్లలకు కేజీబీవీలో ప్రవేశం కల్పించాలని విన్నవించారన్నారు. స్పందించిన మంత్రి ఆదేశాలతో అధికారులు 28 మంది బాలికలకు సోమవారం ఎన్డీఏ స్థానిక కార్యాలయంలో ప్రవేశ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. దీంతో బాలికల తల్లిదండ్రులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాలికలకు పుస్తకాలను పంపిణీ చేశారు బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నాగార్జున, పోతుకుంట రాజు, గంగాధర్ పాల్గొన్నారు.

గోవా గవర్నర్‌ను కలిసిన ధర్మవరం నాయకుడు



ధర్మవరం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): గోవా గవర్నర్‌గా ఇటీవల నియమి తులైన పూసపాటి అశోక్ గజపతిరాజును సోమవారం బీజేపీ ధర్మవరం యువనేత రామకృష్ణారెడ్డి విజయ నగరంలో కలిశారు. ఆయనకు మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పేకాట ఆడుతున్న ఏడుగురి అరెస్ట్

కదిరి, జూలై 21(ఆంధ్రజ్యోతి): తలుపుల మండలంలోని యనుములదొడ్డివారిపల్లి శివార్లలో సోమవారం పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరసింహుడు తెలిపారు. అందిన సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడిచేసి ఏడుగురిని అరెస్టు చేశామన్నారు. వారినుంచి రూ. 25,070 నగదు, ఐదు ద్విచక్రవాహనాలు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు.

రెండు ఇళ్లలో చోరీ

కదిరి, జూలై 21(ఆంధ్రజ్యోతి): పట్టణ శివార్లలో ఉన్న పార్థసారథి కాలనీలోని రెండు ఇళ్లలో ఆదివారం రాత్రి చోరీ జరిగినట్లు సీఐ నారాయణరెడ్డి సోమవారం తెలిపారు. పార్థసారథి కాలనీలో నివాసమున్న ప్యారీజాన్ ఇంట్లో ఒకటిన్నర తులాల బంగారం, రూ. 60వేలు నగదు, 15గ్రాముల వెండి గొలుసులు తీసుకెళ్లారని తెలిపారు. ఎదురుగా ఉన్న ఇంట్లో జత కమ్మలు, రూ.పదివేల నగదు దోచుకెళ్లారన్నారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం పక్కనున్న బంకులో తినుబండాలు సామగ్రి దోచుకెళ్లినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

అనంతపురం క్రైం, జూలై 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఇద్దరు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. తాడిమర్రి మండలం ఆత్మకూరుకు చెందిన అశోక్‌కుమార్ రెడ్డి(38) పంగల్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం ఆయన అనంతపురం నుంచి పంగల్ రోడ్డు వైపు టూవీలర్‌పై వెళ్తున్నాడు. టీవీ టవర్ సమీపంలో రోడ్డు దాటుతున్న వెంకటరమణాచారి (78)ని ఢీ కొన్నాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ముదిగుబ్బ, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిర్మూలనపై సోమవారం మండల కేంద్రంలోని శాంతి ఆనంద పాఠశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల వద్ద నుంచి అంబేడ్కర్ సర్కిల్ మీదుగా పంచాయతీ కార్యాయలయం వరకు విద్యార్థులు ప్లాస్టిక్ భూతం వేషధారణలో వినూత్నంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం 20 మైక్రాన్స్ తక్కువ ఉన్న ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలని పంచాయతీ కార్యదర్శి మంజులకు వినతిపత్రం అందజేశారు.

'జీఓ నం.36 అమలు చేసే వరకు సమ్మెలోనే'


భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

పుట్టపర్తి రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జీఓ నంబరు 36 అమలు చేసే వరకు మునిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె ఆగదని జిల్లా మున్సిపల్ కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో అర్ధనగ్నంగా కార్మికులు భిక్షాటన చేస్తూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం వేతనాన్ని రూ. 3500 పెంచుతూ సర్క్యులర్ విడుదల చేయడం పట్ల తాము సంతృప్తిగా లేమన్నారు. జీఓ నంబర్ 36 ప్రకారం రూ. 21 వేల నుంచి రూ. 26 వేలు వేతనం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అందుకే తాము రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులు రమణ, రామదాసు, గణేష్, రమేష్, శివ, సద్దాం, పారిశుధ్య కార్మికులు రామయ్య, పెద్దన్న, గోవిందు, నాగార్జున, నరసింహులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల కబ్జాల పర్వం

● అనధికారికంగా పేదల ఇళ్ల స్థలాల్లో పునాదులు


లోచర్లలో అనధికారికంగా పునాది వేసిన దృశ్యం

కొత్తచెరువు, జూలై 21 (ఆంధ్రజ్యోతి): కొంత మంది వైసీపీ నాయకులు కబ్జాల పర్వానికి తెరలేపారు. మండల కేంద్రంలోని లోచర్ల గ్రామ పంచాయతీ కేంద్రంలో నల్లగుట్ట సర్వే నంబరు 326లో ఎకరా స్థలాన్ని జగనన్న లే అవుట్ కింద గతంలో చదును చేశారు. అదేవిధంగా గుంటిపల్లి సమీపంలో శ్యాంపురం గ్రామ కంఠం సర్వే నంబరు 418లో 2.45 ఎకరాల భూ మిని పేదల ఇళ్ల పట్టాల కోసం సిద్ధం చేశారు. ఇందులో 58 మందికి పట్టాలు ఇచ్చారు. అందులో రెవెన్యూ అధికారులు తెలిపి మేరకు 17 ఇళ్లు పూర్తయ్యాయి. 24 మంది లబ్ధిదారులు పునాదులు వేసుకోగా.... ఏడుగురు పునాదుల కోసం గుంతలు తవ్వారు. ఇంకనూ పది ఇళ్ల స్థలాలు ఖాళీగా ఉన్నాయి. అలాగే లోచర్ల గ్రామంలోని జగనన్న లే అవుట్‌లో 31 మంది లబ్ధిదారులను గుర్తించారు. అయితే వారికి ఆన్‌లైన్‌లో పట్టాలు మంజూ రు కాలేదు. దీంతో ఆ లే అవుట్ ఖాళీగా నిలిచిపోయింది. మీకు గతంలో పట్టాలు మంజూరు కాలేదు కావున వాటిని రద్దు చేస్తున్నట్టు ఆ 31 మందికి ఇటీవలే రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. అయితే వాటిని కొంతమంది వైసీపీ నాయకులు ఖాతరు చేయకుండా ఆ స్థలాలను చదును చేసి పునాదులు వేశారు. దీనిపై టీడీపీ స్థానిక నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ వైసీపీ నాయకులకు కొందరు అధికార పార్టీ నాయకులే సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా పునాదులు వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఇన్‌చార్జ్ తహసీల్దార్ బాలాంజనేయులును వివరణ కోరగా... లోచర్లలో ని జగనన్న లే అవుట్‌కు సంబంధించి ఎవరికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. ఆ లేఅవుట్ ఆన్‌లైన్‌లో ఖాళీగానే ఉందన్నారు. అర్హులైన వారిని గుర్తించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టాలు ఇస్తామని ఆయన తెలిపారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

● ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె


కరపత్రాలను అందజేసి పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఓబుళదేవరచెరువు, జూలై 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. వారు సోమవారం మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు ఇంటింటికెళ్లి యేడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కరపత్రాలను అందజేసి వివరించారు. వారికి మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం సహకార సంఘం అధ్యక్షుడు తుమ్మల మహబూబ్‌బాషా ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ శెట్టివారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబులరెడ్డి, రాజశేఖర్, కంచి సురేష్, నిజాం, మండోజీ ఆర్ఫీఖాన్, సర్పంచ్ రేణుకాబాయి, మహిళసంఘం మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

ఓబుళదేవరచెరువు/నల్లమాడ: అధైర్యపడకండి అండగా ఉంటామంటూ టీడీపీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మండలంలోని తుమ్మల కుంట్లపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు నబీసాబ్ సోమవారం మృతిచెందారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వెంకటాపురం - నల్లగుట్లపల్లి రహదారి మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, గ్రామస్థులు వారిని కోరారు. అలాగే ఇటీవల మృతిచెందిన వెంకటమ్మ కుటుంబాన్ని, బసప్పగారిపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఈశ్వరప్ప భార్య నాగేంద్రమ్మను పరామర్శించారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ గంగాధర్‌ను ఆదేశించారు. అలాగే నల్లమాడ మండలంలోని కొండ్రవారిపల్లికి చెందిన టీడీపీ నాయకుడు వరదప్ప (63) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఎమ్మెల్యే, మాజీ మంత్రి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అదే గ్రామంలో ఇటీవల మృతిచెందిన కార్యకర్త వేమయ్య కుటుంబాన్ని పరామర్శించారు. టీడీపీ మండల కన్వీనర్ మైలే శివశంకర్, బుట్టి నాగభూషణంనాయుడు, సర్పంచ్ రమావత్ భారతి, చాప్లానాయక్, కోట్లో మంజునాథ్‌రెడ్డి, ఎన్. రంగడు, అరవిందుబాబు, పాపారాయుడు, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



● నల్లమాడ: మండలంలోని ఎన్ బండవాండ్లపల్లిలో సోమవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని టీడీపీ మండల కన్వీనర్ మైలే శివశంకర్, బుట్టి నాగభూషణనాయుడు, కోట్లో మంజునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి కరప్రతాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్ శివారెడ్డి, డీకే రమణ, కె ఆదినారాయణ, అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

తవ్విన కాలువను పరిశీలించిన అధికారులు

ఆంధ్రజ్యోతికి స్పందన

ఓబుళదేవరచెరువు, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఏడు నెలల క్రితం మురుగునీటి కాలువ కోసం మండలకేంద్రంలోని చెరువు మరవ ప్రాం తం, ప్రభుత్వ పాల డెయిరీ వెనుక కాలువ తవ్వి వదిలేశారు. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందిని సోమవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'తవ్వారు వదిలేశారు' అన్నవార్త ప్రచురితమైన విషయం విదితమే. స్పందించిన ఎంపీడీఓ శివరామప్రసాద్‌రెడ్డి, ఈఓఆర్డీ ఆంజనప్ప, కార్యదర్శి శంకరప్ప కాలువను పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు, చెత్తచెదారం తొలగించాలని అధికారులు కార్యదర్శికి ఆదేశించారు. కాలువ పనులు త్వరలో చేపడతామని తెలిపారు.

కుంభకోణాల్లో జగన్ సిద్ధహస్తుడు

● మిథున్‌రెడ్డి అరెస్టు సక్రమమే :ఎమ్మెల్యే


వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే

కదిరి, జూలై 21(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి కుంభకోణాల్లో సిద్ధహస్తుడని, ఆది నుంచి అతడి వృత్తి కుంభకోణాలు చేయడమేనని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. ఆయన సోమవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... జగన్ తన తండ్రి రాజశేఖర్‌రెడ్డి అధికారంలో ఉండగానే గనుల్లో పెద్ద ఎత్తున కుంభకోణం చేసి రూ. వేలకోట్లు లూటీ చేశారన్నారు. కలకత్తాలో సూట్కేస్ కంపెనీల ద్వారా రూ.వేల కోట్లు తీసుకోలేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం రూ. 3,500 కోట్లుకు పైగా మద్యం కుంభకోణానికి సూత్రదారి ఎంపీ మిథున్‌రెడ్డే కానీ ఆ డబ్బంతా మూలవిరాట్ జగన్‌కే వెళ్లిందన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే మద్యం కుంభకోణం గురించి బీజేపీ నాయకురాలు పురందేశ్వరి ప్రధాని మోదీకి లేఖ రాసిన విషయం గుర్తు చేశారు. మద్యం కుంభకోణంలో ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్టు సక్రమమైనదే అన్నారు. ఏమీచేయకపోతే ముందస్తు బెయిల్‌కు ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. ఇదే కుంభకోణంలో జగన్ దంపతులు ముద్దాయిలు వుతారని అన్నారు. మద్యం డబ్బుతోనే ఎన్నికల్లో గెలవాలని విశ్వ ప్రయత్నం చేశారన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు ప్యాకెట్లు అన్ని నియోజకవర్గాలకు పంపారని, కదిరి కూడా వచ్చాయన్నారు. అందుకు సంబంధించి తన వద్ద వీడియోలు ఉన్నాయన్నారు. సిద్ధం సభకు రూ. కోట్లు మద్యం డబ్బులే వెదజల్లారన్నారు. ఇటువంటి వారిని రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు. త్వరలో మూలవిరాట్ కూడా బయటకు వచ్చే సమయం ఆసన్నమైందన్నారు.

వైసీపీ నుంచి టీడీడీలోకి చేరిక

గాండ్లపెంట మండలంలోని గాజులవాండ్లపల్లికి చెందిన పది వైసీపీ కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారు సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో పట్టణంలోని ఆయన నివాసంలో టీడీపీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గోపన్న, నాగరాజు, శంకర్‌నాయక్, సూర్యనారాయణ, చలపతినాయుడు, ఎం. బయప్ప, శైలాజాకుమార్, చలపతి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ కొండయ్య, వెంకట రమణారెడ్డి, ఎంపీపీ సోమశేఖర్‌రెడ్డి, కేశవరెడ్డి, శీనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం అచ్యుతానందన్ మృతి బాధాకరం

● సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్

కదిరి అర్బన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మృతి బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వామపక్షాల నేతృత్వంలో సుదీర్ఘకాలం రాజకీయాలు నడిపిన నేత నేడు మన మధ్య లేని లోటు తీర్చలేదన్నారు. ఆయన మృతికి సంతాపం వ్యక్తంచేశారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం'

ధర్మవరం, జూలై 21(ఆంధ్రజ్యోతి): చేనేత, రైతు సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మండిపడ్డారు. స్థానిక ఎన్జీఓహోంలో సోమవారం నియోజకవర్గ ఎనిమిదో సీపీఐ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో చేనేత పరిశ్రమ కళకళలాడేదన్నారు. ప్రస్తుత పరిస్థితులతో నేడు కుదేలైందన్నారు. రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందన్నారు. కార్మికులది అదే పరిస్థితి అన్నారు. ప్రజాసమస్యలపై సీపీఐ నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జింకా చలపతి, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటనారాయణ, చెన్నంపల్లి శ్రీనివాసులు, జిల్లా గౌరవాధ్యక్షుడు వెంకటస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కుళ్లాయప్ప, సీపీఐ పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, రామకృష్ణత దితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం



కదిరి, జూలై 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలతో బదిలీ అయిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటాచలం ఈ కా ర్యక్రమానికి అధ్యక్షత వహించారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎంఈఓలు చెన్నక్రిష్ణ, ఓబులరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు.

సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా ముసుగు మధు రెండోసారి ఎంపిక

ధర్మవరం, జూలై 21(ఆంధ్రజ్యోతి): సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా ధర్మవరానికి చెందిన ముసుగు మధును రెండో సారి ఎంపిక చేసినట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ తెలిపారు. స్థానిక ఎన్జీఓ హోం కార్యాలయంలో సోమవారం జరిగిన సీపీఐ నియోజకవర్గ ఎనిమిదో మహాసభల అనంతరం ముసుగు మధును నియోజకవర్గ కార్యదర్శిగా ఎంపిక చేశామని వేమయ్యయాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ముసుగు మధును వేమయ్య యాదవ్ తదితరులు ఘనంగా సత్కరించారు.

ఆదమరిస్తే ప్రమాదమే..!


రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంత

ధర్మవరం రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కదిరిగేటు సమీపంలో మున్సిపల్ కార్యాలయం నుంచి ధర్మవరంలోకి వెళ్లే రహదారి దెబ్బతిని పెద్దగుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు ఆ ప్రాంతానికి వెళ్లగానే బెంబేలెత్తుతున్నారు. వామ్మో ఎంతపెద్ద గుంత.... చూడకపోతే పడి గాయాలపాలయ్యేవాళ్లమని ఆందోళన చెందుతున్నారు. రెండురోజులుగా కురిసిన వర్షానికి ఆ గుంతలో నీరు చేరింది. చాలామంది వాహనదారులు అక్కడికి రాగానే అప్రమత్తమై ఆ గుంతను తప్పించుకుని హమ్మయ్యా అని ఊపిరి పీల్చుకుంటున్నారు. ప్రమాదాల బారిన పడకుండా స్థానికులే గుంత వద్ద రాళ్లు ఏర్పాటుచేశారు. ఏమాత్రం ఆదమరిచి వాహనాలు నడిపినా ప్రమాదాలకు గురికావాల్సిందేనని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చి ప్రమాదాల బారి నుంచి కాపాడాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

పొంగిపొర్లిన వాగులు, వంకలు


బిల్వంపల్లిలో పారుతున్న వంక

ధర్మవరం రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలో పలు గ్రామాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారు జామున వరకు కురిసిన వర్షానికి చెక్‌డ్యాంలు నిండి వంకలు పారాయి. భారీవర్షం కురిసింది. బిల్వంపల్లి, నేలకోట గ్రామాల్లో చెక్‌డ్యాంలు నిండి పొంగి పొర్లాయి. వాగులు, వంకలు పారాయి. బిల్వంపల్లి చుట్టూ ఉన్న చెక్‌డ్యాంలు నిండటంతో బోరు బావుల్లో నీరు సమృద్ధిగా ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వర్షం సమృద్ధిగా కురవడంతో పంటల సాగుకు అనుకూలంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

రక్షణ కల్పించాలని ఎస్పీకి వినతి

ధర్మవరం, జూలై 21(ఆంధ్రజ్యోతి): బత్తలపల్లి మండలం పత్యాపురం గ్రామంలో 2019లో తన భర్త రాజును హత్య చేసిన వారి నుంచి తమకు ప్రాణ రక్షణ కల్పించాలని సోమవారం పత్యాపురానికి చెందిన వరలక్ష్మి ఎస్పీ వి.రత్నకు వినతిపత్రం అందజేశారు. తన భర్తను హత్యచేసిన వారు గ్రామంలో మరణాయుధాలతో తిరుగుతున్నారని, వారి నుంచి తమకు ప్రాణరక్షణ కల్పించాలని ఎస్పీకి వచ్చిన ఫిర్యాదులో వరలక్ష్మీ పేర్కొన్నారు.

పొలాన్ని ఆక్రమించారని కలెక్టర్‌కు ఫిర్యాదు

కొత్తచెరువు, జూలై 21(ఆంధ్రజ్యోతి): తన పొలాన్ని ఓ వ్యక్తి ఆక్రమించారంటూ మండల కేంద్రంలోని బీసీకాలనీలో నివాసముంటున్న రైతు గూడా శ్రీనివాసులు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్ చేతన్‌కు వినతిపత్రం అందజేశారు. పుట్టపర్తి మండలం కప్పలబండ పొలం సర్వే నెంబరు 266-1ఏలో 5.25 ఎకరాల పొలాన్ని ఆర్మీలో పనిచేసిన తన తండ్రి వెంకటేశ్‌కు 1974లో ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అయితే ఓ వ్యక్తి తమకు తెలియకుండా 1బీని మార్చి భూమిని ఆయన పేరు మీద చేయించుకున్నారన్నారు. అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని రైతు కలెక్టర్‌ను కోరారు.

దారి మూసేశారని రైతుల నిరసన

పుట్టపర్తి టౌన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): గోరంట్ల మండలంలోని దిగువ గంగంపల్లికి చెందిన రైతులు తమ పొలాల్లోకి ఉన్నదారిని కొంతమంది మూసేశారని సోమవారం కలెక్టరేట్ వద్ద మహిళ రైతులు ఆందోళనకు దిగారు. ఈ దారి మూసివేయడం వల్ల వంద మందికి పైగా రైతులు పంటలు సాగుచేసుకోలేక బీళ్లుగా వదిలేశామన్నారు. స్థానిక అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా, పట్టించుకోవడంలేదని వాపోయారు. తమ భూములకు దారి చూపించాలని కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ టీఎస్ చేతన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్య పరిష్కారం కాకపోతే తిరిగి కలెక్టరేట్ వద్ద ఆందోళన కొనసాగిస్తామని రైతులు తెలిపారు.

పరిటాల శ్రీరామ్ చొరవతో

తాగునీటి సమస్య పరిష్కారం


వాటర్ ప్లాంట్ వద్ద విద్యార్థులు, ఉపాధ్యాయులు, టీడీపీ నాయకులు

ధర్మవరం రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిగిచెర్ల గ్రామం జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్‌కు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ చొరవతో మరమ్మతులు చేశారు. పాఠశాలలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ కొన్నేళ్లుగా మరమ్మతులకు గురై తాగునీరు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. విద్యార్థులు ఇంటి నుంచే వాటర్ బాటిళ్లలో నీరు తెచ్చుకొనే వారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ ఇటీవల సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు గ్రామానికి వచ్చాడు. ఆయన పాఠశాల వద్దకు వెళ్లగానే విద్యార్థులు తాగునీటి సమస్యను విన్నవించారు. వెంటనే స్పందించిన ఆయన ఆదేశించడంతో టెక్నీషియన్లు ప్లాంట్‌కు సోమవారం మరమ్మతులు చేసి తాగునీరు వచ్చేలా చేశారు. విద్యార్థులు ఆ నీటిని పట్టుకుని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరిటాల శ్రీరామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ గ్రామ నాయకులు పార్థారెడ్డి, గణేష్‌రెడ్డి, చంద్రాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ ఉన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థికసాయం

తనకల్లు, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దపల్లి కి చెందిన చెక్కవారిపల్లి వెంకటరమణ ఆర్నెల్ల క్రితం రోడ్డు ప్ర మాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆ గ్రామంలో పదిరోజుల క్రితం నిర్వహించిన సుపరిపాలనలో తొలిఅడుగు సందర్భంగా వెంకటరమణ ఇంటికెళ్లి పరామర్శించారు. ఆ కుటుంబ పరిస్థితిని గుర్తించిన ఎమ్మెల్యే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మాజీ ఎంపీపీ హరినాయక్ చేత రూ.15వేల ఆర్థికసాయం సోమవారం బాధితుడకి అందించారు. టీడీపీ సీనియర్ నాయకుడు తనకంటి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

కరాటేలో కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి అర్బన్, జూలై 21(ఆంధ్రజ్యోతి): సౌత్ ఇండియా ఇన్విటేషన్ కరాటే పోటీల్లో బ్లూ మూన్ విద్యార్థులు ప్రతిభ చాటిన ట్లు ఆ విద్యాసంస్థల చైర్మన్ శివశంకర్ తెలిపారు. కడపలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం కరాటే పోటీలు జరిగాయని తెలిపారు. సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు నికితాబాయి, ప్రమేష్ రాయల్, విష్ణు, పావని, మనోహర్, ధృవి, వెన్నెల తదితరులు మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. వారిని సోమవారం పాఠశాలలో జరిగిన సమావేశంలో మెమెంటోలు అదించి అభినందించారు.

సాంకేతిక అంశాలపై విద్యార్థులకు అవగాహన


టెలిస్కోప్ గురించి తెలుసుకుంటున్న విద్యార్థినులు

ధర్మవరం, జూలై 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి విజ్ఞాన పరమైన ఆసక్తిని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ తెలిపారు. సైన్స్‌సిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో సమగ్రశిక్ష, ముస్కాన్ సహకారంతో స్థానిక కొత్తపేట బాలికల ఉన్నతపాఠశాలలో స్పేస్ ఎడ్యుకేషన్ క్యాంప్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు టెలిస్కోప్, రొబోటిక్స్, వర్చునల్ రియాలిటీ, డ్రోన్‌లు వివిధ రకాల రాకెట్స్ నమూనాలు, వాటి పనితీరు వంటి ఆధునిక సాంకేతిక అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పించారు. ముస్కాన్ సంస్థ అధికారి ప్రనేష్ దేవనాథ్, పాఠశాల హెచ్‌ఎం రాంప్రసాద్, ప్రాజెక్టు కో ఆర్డినేటర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

బతుకులు మారేనా..?

50 ఏళ్లుగా పూరిగుడిసెల్లోనే జీవనం

మారని పాములోళ్ల కుటుంబాల తలరాతలు



పూరిగుడిసెలో నివాసం ఉంటున్న పాములోళ్ల కుటుంబం



మట్టిగోడలకే పరిమితమైన ఇల్లు

రొద్దం, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఎక్కడైనా పాముందంటే అక్కడకు చేరుకుని వారికి ప్రమాదం జరగకుండా పట్టుకుని పరిసరప్రాంతాల్లో వదిలేస్తారు పాములోల్లు.. రొద్దం మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామంలో పాములోల్ల కుటుంబాలంటే తెలియనివారుండరు. దాదాపు 10 కటుంబాలు జీవనాన్ని సాగిస్తున్నాయి. ఎవరి ఇంట్లోకి పాము ప్రవేశించినా, కనపడ్డా, కాటుకు గురైనా వీరే గుర్తుకు వస్తారు. 50 ఏళ్లుగా వీరు అక్కడే జీవనాన్ని సాగిస్తున్నారు. ఎంతోమందికి ప్రాణదానం చేసిన కుటుంబాలు వీరివి. అయితే ఇళ్లులేక, సరైన సౌకర్యాలు లేక దుర్భర జీవితాన్ని వారు గడుపుతున్నారు.

పూరిగుడిసెల్లోనే జీవనం

తిరుపతి ప్రాంతానికి చెందిన పాములకుప్పన్న 50ఏళ్ల క్రితం నారనాగేపల్లికి వలస వచ్చి స్థిరపడ్డాడు. నారనాగేపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల పక్కన ప్రభుత్వ స్థలంలో పూరిగుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. రేషన్‌కార్డు తప్ప తమకు ఇల్లుకాని, ఏ ప్రభుత్వం నుంచి సాయం కూడా అందలేదని వారు అంటున్నారు.

బిల్లులు కాజేశారు..

పూరిగుడిసెల్లో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న పాములోల్ల కుటుంబాల పేర్ల మీద ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుని బిల్లులు కాజేశారు. తినడానికి తిండిలేని ఆ నిరుపేదల ఇంటిబిల్లులను సైతం కాజేయడంతో వారి బతుకులు మారలేని పరిస్థితి నెలకొంది. పది పాములోళ్ల కుటుంబాల రేషన్‌కార్డులను సేకరించి ఇళ్ల మంజూరు చేయించి వారికే తెలియకుండా బిల్లులు స్వాహా చేయడం జరిగింది. ప్రస్తుతం ఇల్లు మంజూరు చేయాలంటే గతంలోనే ఇల్లు కట్టుకున్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తోంది. దీంతో ఏం చేయాలో తెలియని దిక్కుతోచని స్థితిలో వారు ఉన్నారు. ప్రస్తుతం తమకు ఇళ్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నా హౌసింగ్ బిల్లులు పూర్తయినట్లు చూపుతోంది. నాలుగువరుసల గోడతో మట్టి ఇంటిని నిర్మించుకుని చేతకాక మధ్యలోనే గంగ వదిలేసింది. అదే విధంగా వీ రొప్పాల గ్రామంలో పాముల సుబ్బరాయుల కుటుంబాలు మూడున్నాయి. వీరు 20 ఏళ్లుగా ఆ గ్రామంలోనే జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రభుత్వాల నుంచి ఎటువంటి లబ్ధి చేకూరడంలేదు. వీరి పరిస్థితి దుర్భరంగా ఉంది.

ప్రభుత్వం ఆదుకోవాలి

తమను ప్రభుత్వం ఆదుకోవాలని పాములోళ్ల కుటుంబాలు కోరుతున్నాయి. పది కుటుంబాలు ఉన్నాయని, రొప్పాలలో మూడు కుటుంబాలు ఉన్నాయని ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవిస్తున్నారు. స్పెషల్ కోటా కింద తమకు ఇళ్లు మంజూరు చేయాలని, ప్రస్తుతం కూలి పనులకు వెళ్లి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. నారనాగేపల్లి, రొప్పాలలో పీ-4 సర్వే జరిగింది. అయినా వీరి కుటుంబాలను ఎంపిక చేయకపోవడం గమనార్హం. ఇటువంటి వారిని ఎంపిక చేసి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసినపుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అంటున్నారు.ట

పత్తి వైపు రైతన్న చూపు

వరుస నష్టాలతో వేరుశనగ సాగుపై నిరాసక్తత

మడకశిర రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): పత్తి పంటపై రైతులు మొగ్గుచూపుతున్నారు. సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ప్రతియేడు వర్షాలు బాగా తగ్గుతుండంతో వేరుశన పంటసాగుకు విముఖత చూపుతున్నారు. దీంతో వేరుశనగ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతోంది. ప్రతి సంవత్సరం సాగుచేయడం వర్షాలు సరిగా కురవకపోవడంతో నష్టాలు వస్తుండటంతో రైతులు వేరుశనగ సాగుకు ఆసక్తి చూపడంలేదు. ఈ ఏడు వర్షాలు కురుస్తాయన్న ఆశతో ఎదురుచూశారు. అయితే వారికి నిరాశే ఎదురైంది. దీంతో చేసేదిలేక ప్రత్యామ్నాయ పంటలవైపు దృష్టిసారిస్తున్నారు. అందులోభాగంగా పత్తిపంట సాగుకు ఆసక్తి చూపుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు 800 మంది రైతులు 900 ఎకారాల్లో వేరుశనగకు ప్రత్యామ్నాయంగా పత్తి పంటను సాగుచేశారు. 600 మంది రైతులు 300 ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశారు పంటలు సైతం ఆశాజనకంగా ఉన్నాయని రైతులు అంటున్నారు. ఈనెల 31 వరకు వేరుశనగను విత్తుకోవచ్చని వ్యవసాయశాఖ అధికారి తిమ్మప్ప అన్నారు. అది వీలుకానిపక్షంలో ప్రత్యామ్నాయ పంటలు పత్తి, మొక్కజొన్న, కంది సాగుచేసుకోవచ్చని సూచించారు.



ఆశాజనకంగా పత్తిపంట

మొక్కజొన్న సాగుచేశా



సకాలంలో వర్షాలు రాకపోవడంతో వేరుశగకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న సాగుచేశాను. మూడు ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగుచేశాను.

- రంగారెడ్డి రైతు

ప్రతిపాదనలకే పరిమితం

కౌన్సిలర్ల అసంతృప్తి



సమావేశంలో పాల్గొన్న చైర్మన్, కౌన్సిలర్లు

హిందూపురం, జూలై 21(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ అభివృద్ధి ప్రతిపాదనలకే పరిమితమైందని కొంతమంది కౌన్సిలర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో అత్యవసర సమావేశం చైర్మన్ రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన సభ్యులతోపాటు మరికొంతమంది వైసీపీ సభ్యులు మాట్లాడుతూ మాటలకు, ప్రతిపాదనలకే అభివృద్ధి పరిమితమైందని ఆరోపించారు. టీడీపీ కౌన్సిలర్ రఘు, వైసీపీ కౌన్సిలర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ ట్యాంకర్లతో నీటి సరఫరా చేయకూడదని వాటిని రద్దుచేయాలన్నారు. మరికొందరు సభ్యులు మాట్లాడుతూ వార్డుల్లో అభివృద్ధి జరగలేదంటూ ఆరోపించారు. అనంతరం చైర్మన్ రమేష్ మాట్లాడుతూ చెత్తసేకరణకు ఆటోలు, ట్రాక్టర్లు సేకరిస్తున్నామని దోమల నియంత్రణకు ఫాగింగ్‌కు టెండర్లు పిలుస్తున్నామన్నారు. నెలరోజుల్లో పారిశుధ్య వ్యవస్థను చక్కదిద్దుదామన్నారు. వైసీపీ హయాంలో అభివృద్ధి జరగలేదని అయితే అప్పట్లో మాట్లాడినవారు లేరని ఇప్పుడు మాట్లాడుతున్నారని పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.92.5కోట్లు అనుమతులు వచ్చాయని టెండర్లు పిలిచి అన్నివార్డుల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రఘు మాట్లాడుతూ ప్రధాన రహదారి పక్కన నిర్మాణం చేస్తున్న వాణిజ్య సముదాయ భవనాలకు పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనదారులు రోడ్లలో వాహనాలు నిలపడంవల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందన్నారు. అనంతరం అజెండాలోని అంశాలను ఆమోదించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, వైస్ చైర్మన్ బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, జేడీఎస్ మట్టిలో కలిసిపోతాయి

కర్ణాటక సీఎం సిద్దరామయ్య... 'ఇంటింటి గంగ' ప్రారంభం



ఇంటింటి గంగను ప్రారంభిస్తున్న సీఎం సిద్దరామయ్య

పావగడ, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల వల్ల బీజేపీ, జేడీఎస్ మట్టిలో కలిసిపోతాయని కర్ణాటక సీఎం ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. సోమవారం 'ఇంటింటి గంగను పావగడ పట్టణంలో ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటి గంగ, సోలార్‌పార్క్ నిర్మాణానికి భూమిపూజ చేసింది తానేనన్నారు. తుంగభద్ర నీరు 238 గ్రామాలకు నీరు అందనుందన్నారు. హోంమంత్రి పరమేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల పేరుతో రాష్ట్రాన్ని నట్టేట ముంచుతున్నాయని బీజేపీ ఆరోపించడం అర్థరహితమన్నారు. రెండు సంవత్సరాల్లో రూ. లక్ష కోట్లకుపైగా పంచ గ్యారంటీల కోసం నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పావగడ పట్టణం నుంచి బెంగళూరు, మైసూరు, ఇతర ప్రాంతాలకు వలసవెళ్తున్నారని వలసలను అరికట్టాలని చిత్రదుర్గం ఎంపీ గోవిందకారజోళ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సోలార్‌పార్క్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చి స్థానికులకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

కారులోనే సీఎం ప్రయాణం

పట్టణంలోని కార్యక్రమాలకు సీఎం సిద్దరామయ్య హెలికాప్టర్ ద్వారా వస్తారని అనుకున్నప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడంతో ఆయన కారులోనే వచ్చి ఆయా కార్యక్రమాలకు హాజరయ్యారు. ముగింపు అనంతరం కారులోనే తిరుగు ప్రయాణమయ్యారు. సీఎం వెంట సాంఘిక సంక్షేమశాఖ మంత్రి హమదేవప్ప, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ప్రియాంకఖర్గే, పావగడ ఎమ్మెల్యే వెంకటేశ్, ఎమ్మెల్సీలు రాజేంద్ర, శ్రీనివాస్, ఐజీలాబురం, కలెక్టర్ శుభకళ్యాణి, ఎస్పీ అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఆదుకోండి: కార్మిక సంఘం నాయకులు

పావగడ, (ఆంధ్రజ్యోతి): కార్మికులను ఆదుకోవాలని సంఘం నాయకులు రామాంజినేయ, నాగరాజు తదితరులు సీఎం సిద్దరామయ్యకు విజ్ఞప్తి చేశారు. సోమవారం పావగడకు వచ్చిన సీఎంను వారు కలిశారు. కార్మికులకు అనేక సౌకర్యాలు ఉన్నా వాటి అమలు జరగడంలేదన్నారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తానని సీఎం వారికి హామీ ఇచ్చారు.

ఫేక్ వీడియోలు వైరల్‌చేస్తే చర్యలు: డీఎస్పీ

హిందూపురం, జూలై 21(ఆంధ్రజ్యోతి): ఫేక్ వీడియోలు వైరల్‌చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ మహేష్ హెచ్చరించారు. పట్టణ పరిధిలోని ఆర్టీఓ ఆఫీస్, కొటిపికి వెళ్లే రోడ్డుపై రాత్రిపూట ద్విచక్రవాహనాలకు దెయ్యం అడ్డం వస్తుందని వీడియోను వైరల్ చేశారు. ఇలాంటి వీడియోలు ఫోటోలు ఎవరైనా సోషల్ మీడియాలో వైరల్‌చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అన్నారు. దెయ్యం, భూతం లాంటివి ఏమీలేవని, కొంతమంది వ్యక్తులు క్రియేట్ చేసినవన్నారు. ఇలాంటివాటిని ఎవరైనా షేర్‌చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎవరూ మూఢనమ్మకాలకు సంబంధించి మెసేజ్‌లను ఫార్వర్డ్ చేయరాదన్నారు. ఇలాంటివి ఎవరైనా చేస్తున్నట్లు తెలిస్తే ఫిర్యాదు చేయాలన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

హిందూపురం, జూలై 21(ఆంధ్రజ్యోతి): పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఇర్ఫాన్‌ని అరెస్ట్‌చేసి కోర్టులో హాజరు పరిచినట్లు టూటౌన్ సీఐ కరీం తెలిపారు. ఆదివారం రహమత్‌పురం ప్రాంతంలో విధుల్లో ఉన్న పోలీసులపట్ల ఇర్ఫాన్ అసభ్యకరంగా ప్రవర్తించి విధులకు ఆటంకం కలిగించాడు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14రోజులు రిమాండు విధించినట్లు తెలిపారు.ట

బీజేపీ జిల్లా కార్యదర్శిగా వేణు



రొద్దం, జూలై 21(ఆంధ్రజ్యోతి): బీజేపీ జిల్లా కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన నీరుగంటి వేణుగోపాల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలో జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఎంపిక చేసినందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు మాధవ్, జిల్లా అధ్యక్షుడు శేఖర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వివరించారు.

కో కన్వీనర్‌గా మేదర శ్రీనివాసులు

గోరంట్ల, జూలై 21 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సోషియల్ మీడియా జిల్లా కో కన్వీనర్‌గగా గోరంట్లకు చెందిన మేదర శ్రీనివాసులు నియమితులయ్యారు. జిల్లా నూతన కార్యవర్గాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు శేఖర్ సోమవారం ప్రకటించారు. తనకు బాధ్యతలు అప్పగించిన శేఖర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, మంత్రి సత్యకుమార్‌కు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

యానిమేటర్‌పై చర్యలు తీసుకోండి

మంత్రులకు మహిళా సంఘం సభ్యుల వినతి



హోం మంత్రిని కలిసిన మహిళా సంఘం సభ్యులు

గుడిబండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): మహిళా సంఘాల సభ్యుల నిధులు కాజేసిన మాజీ యానిమేటర్ సురేష్‌పై చర్యలు తీసుకోవాలని హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి సవితకు పిసిగిరి మహిళా సంఘ సభ్యులు విన్నవించారు. సోమవారం మంత్రులు సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమానికి గుడిబండకు వచ్చారు. విషయం తెలుసుకు మహిళా సంఘ సభ్యులు మంత్రులకు ఈ మేరకు విన్నవించారు. గత వైసీపీ హయాంలో యానిమేటర్‌గా పనిచేసిన సురేష్ మహిళా సంఘా సభ్యుల రుణాలు సుమారు రూ.13లక్షలు డ్రాచేసి స్వాహా చేశాడని, దీంతో మహిళా సంఘ సభ్యులు అప్పులు మోసుకున్నామని ఆవేదనవ్యక్తం చేశారు. స్వాహాచేసిన సంఘ సభ్యుల నిధులను రికవరీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు మంత్రులను కోరారు.

'అభివృద్ధిని చూసి టీడీపీలో చేరా'



పార్టీలో చేరుతున్న రామిరెడ్డి

అగళి, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి తాను టీడీపీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ రామిరెడ్డి తెలిపారు. సోమవారం మంత్రులు అనిత, సవిత, ఎమ్మెల్యే ఎంఎస్‌రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జడ్పీటీసీ ఉమేష్ తదితరుల ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు. పార్టీకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన తెలిపారు.

పెనుకొండ, (ఆంధ్రజ్యోతి): మడకశిర పర్యటనకు వచ్చిన హోంమంత్రి అనితను పెనుకొండకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ కోనాపురం పెద్దన్న, ఎంఎస్‌మూర్తి, నరసింహులు, నాగరాజు, మధు తదితరులు హోంమంత్రిని కలిసి సమస్యలను వివరించారు.

సమస్యలపై కలుస్తామంటే అరెస్టులా..?

ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు

పెనుకొండ రూరల్, జూలై 21(ఆంధ్రజ్యోతి): సమస్యలపై హోంమంత్రిని కలిసేందుకు వెళ్తుంటే ఎలా అరెస్ట్ చేస్తారంటూ ఎస్సీఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ప్రశ్నించారు. ఈ సందర్భంగా సోమవారం హోంమంత్రి అనిత మడకశిర పర్యటనకు విచ్చేయడంతో ఆమెను కలిసి సమస్యలను వివరిద్దామని వెళ్తుంటే తమను సీఐ రెడ్డప్ప, ఎస్ఐ వెంకటేశ్వర్లు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. మంత్రులకు సమస్యలను విన్నవించడానికి కూడా స్వేచ్ఛలేకుండా పోయిందంటూ ఆరోపించారు. అరెస్ట్ అయినవారిలో శ్రీనివాసులు, రామక్రిష్ణ, రాకెట్ సూర్యనారాయణ ఉన్నారు.

పార్టీ పటిష్టతకు సైనికుల్లా పనిచేయాలి

'సుపరిపాలనలో తొలి అడుగు'లో నాయకులు

సోమందేపల్లి, జూలై 21(ఆంధ్రజ్యోతి): పార్టీ పటిష్టతకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టీడీపీ హిందూపురం పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్ర, కన్వీనర్ వెంకటేశులు అన్నారు. సోమవారం సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పలుబూత్‌లలో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఆకుల రమణ, పట్టణ కన్వీనర్ సూరీ, నియోజకవర్గ కార్యదర్శి శివశంకర్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ కిష్టప్ప పాల్గొన్నారు.

పరిగిలో..



పరిగి, (ఆంధ్రజ్యోతి): సుపరిపాలనకు తొలిఅడుగు కార్యక్రమాన్ని మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లిలో టీడీపీ జిల్లా యువత కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలారెడ్డి, అక్కులప్ప, నాయకులు పాల్గొన్నారు.

కంచిసముద్రంలో..



లేపాక్షి, (ఆంధ్రజ్యోతి): పట్టణాలు, పల్లెలు అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని తెలుగుదేశం నాయకులు అన్నారు. ప్రభుత్వం అధికారంలోకివచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కంచిసముద్రంలో సుపరిపాలనకు తొలిఅడుగు నిర్వహించారు. నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి పథకాలను వివరించారు. కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఈడిగ చంద్ర, మారుతిప్రసాద్, మాజీ సర్పంచ్ శ్రీరామిరెడ్డి, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో..



చిలమత్తూరు, జూలై 21(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన పాలన అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం నియోజకవర్గ టీడీపీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని చౌడేశ్వరీ కాలనీలో సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. అభివృద్ధిని వివరించడంతోపాటు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంజినప్ప, బేకరీ గంగాధర్, బాలాజీ, రంగారెడ్డి, శ్రీదేవి, అశ్వర్థప్ప, చంద్ర పాల్గొన్నారు.

శని, మంగళవారాల్లో హనుమాన్ దర్శన్ సర్వీసు

పెనుకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పెనుకొండ ఆర్టీసీ డిపోనుంచి ప్రతి శని, మంగళవారాలు హనుమాన్‌దర్శన్ పేరుతో బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ రంగభాష్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఒకేరోజు మురడి, నేమకల్లు, కసాపురం ఆలయాలను దర్శించుకునేందుకు ఈ సర్వీసును ఏర్పాటుచేసినట్లు తెలిపారు. టికెట్ ధర ప్యాసింజెర్ చెస్ కలుపుకుని రూ.660, పిల్లలకు రూ.330 నిర్ణయించడం జరిగిందన్నారు.

వాటర్‌ప్లాంట్ వితరణ

పెనుకొండ, జూలై 21(ఆంధ్రజ్యోతి): స్థానిక జ్యోతిరావుపూలే బీసీ గురుకుల పాఠశాలకు హైదరాబాద్‌కు చెందిన సీసీఎల్ ప్రాజెక్ట్ లిమిటెడ్ కంపెనీ రూ.1.70లక్షలు విలువచేసే వాటర్‌ప్లాంట్‌ను ఉచితంగా అందజేశారు. తాగునీటి కోసం విద్యార్థులు పడుతున్న ఇబ్బందిని సాహితీగగన్మహల్ అధ్యక్షుడు న్యాయవాది ప్రతాప్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన సీసీఎల్ ప్రాజెక్ట్ లిమెటెడ్ వారిని సంప్రదించి వాటర్‌ప్లాంట్‌ను గురుకుల పాఠశాలకు అందజేశారు. సోమవారం ప్రతాప్‌రెడ్డి ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులవి అర్థంలేని ఆరోపణలు: టీడీపీ

లేపాక్షి, జూలై 21(ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు అర్థంలేని ఆరోపణలు మానుకోవాలని టీడీపీ నాయకులు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో హిందూపురం వైసీపీ ఇన్‌చార్జి దీపికరెడ్డి నిర్వహించిన ర్యాలీలో చేసిన ఆరోపణలు అర్థరహితమని అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌జెహెచ్ ఫంక్షన్‌హాల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిచేసుకున్న కాలంలో ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తోందన్నారు. నిజానిజాలు తెలుసుకోకుండా అర్థంలేని ఆరోపణలు చేస్తే ధీటుగా సమాధానం చెబుతామన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ వెంకటాపురం అభి, మాజీ ఎంపీపీ ఆనంద్‌కుమార్, సర్పంచులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

గోరంట్ల, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుట్టిపల్లి గ్రామానికి చెందిన మహిళ సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. భర్త మందలించడంతో మనస్థాపానికి గురై విష రసాయనం తాగింది. కుటుంబ సభ్యులు గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ వినోద్ కుమార్ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం 108లో హిందూపురం తరలించారు.

వ్యవసాయశాఖ ఏడీ బాధ్యతల స్వీకరణ



క్రిష్ణయ్యను అభినందిస్తున్న ఏఓలు

హిందూపురం, జూలై 21(ఆంధ్రజ్యోతి): హిందూపురం డివిజన్ వ్యవసాయశాఖ ఏడీగా శ్రీకృష్ణయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏడీ అల్తాఫ్‌అలీఖాన్‌ను అనంతపురానికి బదిలీ చేశారు. ధర్మవరంలో పనిచేస్తున్న క్రిష్ణయ్యను హిందూపురానికి బదిలీ చేశారు ఈ సందర్భంగా డివిజన్‌లోని ఏఓలు ఆయనకు అభినందనలు తెలిపారు.

గోరంట్ల, (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ ఎంపీడీఓ దేవదానం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ ఎంపీడీఓ శివన్న ఇటీవల పదవివిరమణ చేయడంతో ఆ స్థానం ఖాళీగా ఉంది. కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గం మద్దికేర ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ పనిచేస్తున్న దేవదానం పదోన్నతిపై గోరంట్ల డిప్యూటీ ఎంపీడీఓగా ఇక్కడకు వచ్చారు.

ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

- ఇరువురికి గాయాలు

హిందూపురం, జూలై 21(ఆంధ్రజ్యోతి): హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని కొట్నూరు చెరువుకట్ట మరువవద్ద ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు పోలీసులుతెలిపారు. పెనుకొండకు చెందిన ఉపాధ్యాయుడు నాగరాజు, బుక్కపట్నంకు చెందిన సీనానాయక్ సోమవారం సాయంత్రం ద్విచక్రవాహనంలో హిందూపురానికి వస్తున్నారు. అదే సమయంలో హిందూపురం నుంచి పెనుకొండకు వెళ్తున్న కారు ఢీకొంది. వీరికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సలందించారు.

బొలెరోకు నిప్పు

గోరంట్ల, జూలై21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కదిరి ప్రధాన రహదారిలో సాయి పెట్రోల్ బంక్ వద్ద సప్లయర్స్ దుకాణం ముందు ఉంచిన బొలేరో వాహనానికి గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి నిప్పుపెట్టినట్లు బాధితుడు మునిస్వామి సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

మృతికి నివాళి

రొద్దం, జూలై 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన టీడీపీ కార్యకర్త భోగం నాగభూషణ భార్య వెంకటలక్ష్మమ్మ(60) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న హిందూపురం పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధి నరసింహులు, నారప్ప నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించండి

తహసీల్దార్‌కు రైతుల వినతి



తహసీల్దార్ మారుతికి వినతిపత్రం అందచేస్తున్న రైతులు

గోరంట్ల, జూలై21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపురం, బూదిలి వాండ్లపల్లి, కోరేవాండ్లపల్లి, రెడ్డిచెరువు కట్ట గ్రామాలకు చెందిన రైతులు తమ సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ మారుతికి సామాజిక సేవకుడు కొండాపురం సోముశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందించారు. ముద్దనూరు, హిందూపురం జాతీయ రహదారి ఏర్పాటు పనుల వల్ల కోరేవాండ్లపల్లి సమీపంలో పొలాల్లోకి వెళ్లే రహదారి లేక వంద ఎకరాలకు సంబంధించి రైతులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. సర్వీస్‌రోడ్డు ఏర్పాటు చేయాలని కోరారు. కర్ణాటక సరిహద్దు నుంచి ఉదరగట్ట, కొండాపురం ఎస్సీకాలనీ మీదుగా రెడ్డిచెరువుకు వెళ్లే ఫీడర్ చానల్ ఆక్రమణల వల్ల నీరు చేరకుండా పోయిందన్నారు. బూదిలి వాండ్లపల్లి వద్ద గ్రీన్‌ఫీల్డు హైవే నిర్మాణంతో మనముద్రం, జక్కసముద్రం గ్రామాలకు రహదారి లేదని, కనెక్టివిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నతాధికారులతో సంప్రదించి చర్యలు చేపడతామని తహసీల్దార్ వారికి హామీ ఇచ్చారు.